CELEBRATING 11TH YEAR ANNIVERSARY

ప్రకటన కర్తలకు, పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 9 సంచిక : 73 పేజీలు :12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ బుధవారం 19 నవంబర్ 2025 వెల : 5/-రూ ॥

VOLUME :9 ISSUE : 73 PAGES :12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA WED 19 NOVEMBER 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


# నేడు సత్యసాయి, కడప జిల్లాల్లో సీఎం చంద్రబాబు పర్యటన

- నేడు శ్రీ సత్యసాయి, కడప జిల్లాల్లో పర్యటించనున్న సీఎం చంద్రబాబు
- పుట్టపర్తిలో ప్రధాని మోదీతో కలిసి సత్యసాయి శత జయంతి వేడుకలకు హాజరు
- కడప జిల్లా నుంచి 'అన్నదాత సుఖీభవ' రెండో విడత నిధులు విడుదల
- 46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి రూ.3,135 కోట్లు జమ
- రైతులతో ముఖాముఖి, స్థానిక కేడర్‌తో సమావేశం కానున్న ముఖ్యమంత్రి



పెన్ పవర్ డెస్క్:ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు (నవంబరు 19) శ్రీ సత్యసాయి, కడప జిల్లాల్లో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన రెండు కీలక కార్యక్రమాల్లో పాల్గొంటారు. పుట్టపర్తిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో కలిసి శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో పాల్గొననుండగా, కడప జిల్లాలో 'అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్' రెండో విడత నిధులను విడుదల చేయనున్నారు.సీఎం చంద్రబాబు ఇవాళ సాయంత్రమే హైదరాబాద్ నుంచి నేరుగా పుట్టపర్తికి చేరుకుని రాత్రికి అక్కడే బస చేస్తారు. రేపు ఉదయం 9:25 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయానికి రానున్న ప్రధాని నరేంద్ర మోదీకి ఆయన స్వాగతం పలుకుతారు. అనంతరం ఉదయం 10 గంటలకు ప్రధానితో కలిసి సాయి కుల్వంత్ హాల్‌లోని భగవాన్ శ్రీ సత్యసాయి మహా సమాధిని దర్శించుకుంటారు. ఆ తర్వాత శ్రీ సత్యసాయి హిల్ వ్యూ స్టేడియంలో జరిగే శత జయంతి ఉత్సవాల్లో ఇరువురు నేతలు పాల్గొంటారు.ప్రధాని మోదీకి వీడ్కోలు పలికిన అనంతరం, మధ్యాహ్నం 1:15 గంటలకు ముఖ్యమంత్రి కడప జిల్లా పర్యటనకు బయలుదేరుతారు. కమలాపురం నియోజకవర్గంలోని పెండ్లిమర్రికి చేరుకుని అక్కడ 'అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్' పథకం రెండో విడత నిధుల విడుదల కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజావేదిక నుంచి బటన్ నొక్కి రైతుల ఖాతాల్లోకి నిధులను జమ చేసి, అనంతరం ప్రసంగిస్తారు. ఈ రెండో విడతలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 46,85,838 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి రూ. 7,000 చొప్పున మొత్తం రూ. 3,135 కోట్లను ప్రభుత్వం జమ చేయనుంది. ఇప్పటికే ఈ ఏడాది ఆగస్టు 2వ తేదీన తొలి విడతగా అర్హులైన రైతులకు రూ. 7,000 చొప్పున ప్రభుత్వం అందించింది. తాజా విడతతో కలిపి ఈ పథకం ద్వారా రెండు విడతల్లో రైతులకు మొత్తం రూ. 6,309.44 కోట్ల ఆర్థిక ప్రయోజనం చేకూరుతోంది. పెండ్లిమర్రిలో నిధుల విడుదల కార్యక్రమానికి ముందు సీఎం స్థానిక గ్రోమోర్ ఎరువుల

వివరాలు 2లో..



## ఉద్యోగాలకే మా ప్రాధాన్యం.. రేడియేషన్ భయాలు లేవు

- గూగుల్ ప్రాజెక్ట్‌పై లోకేశ్ కీలక వ్యాఖ్యలు
- ఏపీని ప్రపంచ స్థాయి ఏఐ హబ్‌గా మారుస్తామని వ్యాఖ్య
- గూగుల్ డేటా సెంటర్ విలువ ప్రజలకు తెలుసన్న మంత్రి

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లోని తర్లువాడలో ఏర్పాటు చేయనున్న గూగుల్ డేటా హబ్ వల్ల రాష్ట్రంలో నిరుద్యోగులకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఈ ప్రాజెక్టుకు స్థానిక ప్రజల నుంచి వస్తున్న మద్దతును ప్రస్తావిస్తూ ఆయన ట్విట్టర్ వేదికగా స్పందించారు.తర్లువాడలో ఏర్పాటు కానున్న డేటా సెంటర్‌పై ఓ ప్రముఖ ఆంగ్ల పత్రిక ప్రచురించిన కథనాన్ని లోకేష్ తన ట్విట్టర్ ఖాతాలో పంచుకున్నారు. రేడియేషన్ వంటి ఆందోళనలు ఉన్నప్పటికీ, స్థానిక ప్రజలు ఉద్యోగ, ఉపాధి అవకాశాలకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని ఆ కథనం పేర్కొంది. ఈ విషయాన్ని ఉటంకిస్తూ, గూగుల్ డేటా ప్రాజెక్టు విలువ ప్రజలకు తెలుసని

వివరాలు 2లో..



## ఉగ్రవాదం నుంచి ప్రజలను రక్షించుకునే హక్కు భారత్‌కు ఉంది

- షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ సమ్మిట్‌లో జైశంకర్ సందేశం
- ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా సహించకూడదన్న జైశంకర్
- ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించకూడదన్న జైశంకర్

పెన్ పవర్ డెస్క్:భారత ప్రజలను ఉగ్రవాదం నుంచి రక్షించుకునే హక్కు దేశానికి ఉందని కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ స్పష్టం చేశారు.

వివరాలు 2లో..

## ధాన్యం కొనుగోళ్లలో సరికొత్త రికార్డు..

### 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి రూ.560 కోట్లు జమ

- రాష్ట్రవ్యాప్తంగా ముమ్మరంగా ధాన్యం కొనుగోళ్లు
- ఇప్పటివరకు 2.36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ
- 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి రూ.560 కోట్లు జమ
- వాట్సాప్ ద్వారా ధాన్యం విక్రయించే సరికొత్త సౌకర్యం
- తుపాను నేపథ్యంలో రైతులకు ఉచితంగా టార్పాలిన్ల పంపిణీ



వివరాలు 2లో..

### విజయవాడ, కాకినాడలో మొత్తం 31 మంది

## మావోయిస్టులను అరెస్ట్ చేశాం

- విజయవాడ, కాకినాడలో 31 మంది మావోయిస్టుల అరెస్ట్
- ఆటోనగర్‌లో కూలీల వేషంలో తలదాచుకున్న నక్సల్స్
- ఛత్తీస్‌గఢ్‌కు చెందిన అగ్రనేతలు కూడా అరెస్ట్ అయిన వారిలో ఉన్నట్టు సమాచారం
- ఏఓబీ ఎన్‌కౌంటర్ నేపథ్యంలో భద్రత కట్టుదిట్టం
- పక్కా సమాచారంతోనే అరెస్టులు చేసినట్లు వెల్లడించిన ఇంటెలిజెన్స్ చీఫ్



వివరాలు 2లో..

## మావోయిస్టు కీలక నేత హిడ్మా మృతి... నిర్ధారించిన పోలీసులు

- మారేడుమిల్లి ఎన్ కౌంటర్ లో హిడ్మా, ఆయన భార్య రాజే సహా మొత్తం ఆరుగురు మావోయిస్టులు మృతి
- ఉదయం మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో ఎదురుకాల్పులు
- మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మా తలపై రూ.6 కోట్ల రివార్డు



పెన్ పవర్ డెస్క్:మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో ఉదయం జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు కీలక నేత, కేంద్ర కమిటీ

వివరాలు 2లో..

## నేడు ఏపీ, తమిళనాడు రాష్ట్రాల్లో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన



- పుట్టపర్తి, కోయంబత్తూరులో ప్రధాని మోదీ పర్యటన
- పుట్టపర్తిలో శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలకు హాజరు
- సత్యసాయి స్మారక నాణెం, స్టాంపుల విడుదల కార్యక్రమం
- కోయంబత్తూరులో పీఎం-కిసాన్ 21వ విడత నిధులు విడుదల
- 9 కోట్ల మంది రైతులకు రూ. 18,000 కోట్లకు పైగా ప్రయోజనం

వివరాలు 2లో..

## ఓటమికి బాధ్యత వహిస్తూ మౌనదీక్ష చేపట్టబోతున్న ప్రశాంత్ కిశోర్

- బీహార్ ఎన్నికల ఓటమికి పూర్తి బాధ్యత తనదేనన్న ప్రశాంత్ కిశోర్
- ప్రజల నమ్మకాన్ని గెలవడంలో విఫలమయ్యామని అంగీకారం
- ప్రాయశ్చిత్తంగా ఈ నెల 20న మౌన ఉపవాసం చేయనున్నట్లు ప్రకటన

పెన్ పవర్ డెస్క్:బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎదురైన ఘోర పరాజయానికి తానే పూర్తి బాధ్యత వహిస్తున్నట్లు జన్ సురాజ్ పార్టీ అధినేత, ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ ప్రకటించారు. ఫలితాల అనంతరం తొలిసారిగా మీడియాతో మాట్లాడిన ఆయన, తమ పార్టీ ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోలేకపోయిందని అంగీకరించారు. ఈ వైఫల్యానికి ప్రాయశ్చిత్తంగా ఈ నెల 20న గాంధీ భీతిహర్వా ఆశ్రమంలో ఒకరోజు మౌన ఉపవాసం చేయనున్నట్లు తెలిపారు."బీహార్ రాజకీయాల్లో మార్పు తీసుకురావాలనే

వివరాలు 2లో..



## ఏపీలో ఇక ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య బీమా



- ఏపీలో ప్రతి కుటుంబానికి యూనివర్సల్ హెల్త్ పాలసీ
- వైద్య సేవల కవరేజీ రూ.25 లక్షలకు పెంపు
- పేద, ధనిక వర్గాలందరికీ ఈ పథకం వర్తింపు
- గతంలోని వేర్వేరు ప్యాకేజీల విధానానికి స్వస్తి
- రాష్ట్రవ్యాప్తంగా 1.63 కోట్ల కుటుంబాలకు మేలు

వివరాలు 2లో..

## పుట్టపర్తిలో సచిన్ టెండూల్కర్ ను కలిసిన ఏపీ మంత్రి నారా లోకేశ

- నేడు పుట్టపర్తిలో సత్యసాయి శతజయంతి వేడుకలు
- పుట్టపర్తి చేరుకున్న సచిన్, మంత్రి నారా లోకేశ్ తదితరులు
- సచిన్ తో పలు అంశాలపై చర్చించిన లోకేశ్

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో భారత క్రికెట్ దిగ్గజం, మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ విషయాన్ని లోకేశ్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు.



వివరాలు 2లో..

## ఐబొమ్మ రవి కేసులో ఈడీ రంగప్రవేశం...

### మనీలాండరింగ్ జరిగినట్టు అనుమానం

- ఐ-బొమ్మ కేసు దర్యాప్తులోకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్
- మనీలాండరింగ్ కోణంలో విచారణకు ఈడీ సిద్ధం
- బెట్టింగ్ యాప్స్, క్రిప్టో వాలెట్ల ద్వారా నిధుల సమీకరణ
- నిందితుడి ఖాతాలోని రూ.3.5 కోట్లను ఇప్పటికే ఫ్రీజ్ చేసిన పోలీసులు

పెన్ పవర్ డెస్క్:తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన పైరసీ వెబ్‌సైట్ 'ఐ-బొమ్మ' కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగంలోకి దిగింది. ఈ కేసులో భారీగా ఆర్థిక అవకతవకలు, మనీలాండరింగ్ జరిగినట్లు అనుమానిస్తున్న ఈడీ, లోతైన దర్యాప్తు చేపట్టేందుకు సమాయత్తమవుతోంది. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు, ఎఫ్ఐఆర్, దర్యాప్తు నివేదికలను తమకు అందించాలని కోరుతూ ఈడీ అధికారులు హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌కు

వివరాలు 2లో..

# విజయవాడ, కాకినాడలో మొత్తం 31 మంది మావోయిస్టులను అరెస్ట్ చేశాం

విజయవాడ, కాకినాడ ప్రాంతాల్లో పెద్ద సంఖ్యలో మావోయిస్టులను అరెస్ట్ చేసినట్లు అదనపు డీజీ (ఇంటెలిజెన్స్) మహేశ్ చంద్ర లడ్డా వెల్లడించారు. ఈ పరిణామం రాష్ట్రంలో తీవ్ర కలకలం సృష్టించింది. అరెస్ట్ అయిన వారిలో ఛత్తీస్‌గఢ్‌కు చెందిన కొందరు ముఖ్య నేతలు కూడా ఉన్నట్లు సమాచారం.విజయవాడ శివారులోని కానూరు న్యూ ఆటోనగర్‌లో ఉన్న నాలుగు అంతస్తుల భవనంలో మావోయిస్టులు ఆశ్రయం పొందుతున్నారని ఇంటెలిజెన్స్ వర్గాల నుంచి పోలీసులకు పక్కా సమాచారం అందింది. దీంతో రంగంలోకి దిగిన భద్రతా బలగాలు ఆ భవనాన్ని చుట్టుముట్టి తనిఖీలు చేపట్టాయి. ఈ సోదాల్లో ఒకేచోట 27 మంది మావోయిస్టులను అరెస్ట్ చేశారు. పట్టుబడిన వారిలో ఎక్కువ మంది మహిళలు ఉండటం గమనార్హం. వీరంతా ఛత్తీస్‌గఢ్ నుంచి వలస వచ్చిన కూలీల ముసుగులో ఎవరికీ అనుమానం రాకుండా ఇక్కడ నివసిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. వీరిలో మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యాదర్శి తిప్పిరి తిరుపతి బృందం ఉన్నట్టు తెలుస్తోంది. విజయవాడ ఆటోనగర్‌లోని ఫ్యాక్టరీలు, టింబర్ డిపోలలో ఛత్తీస్‌గఢ్, ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన కార్మికులు పెద్ద సంఖ్యలో పనిచేస్తుంటారు. ఇదే అదునుగా భావించిన మావోయిస్టులు, వారిలో కలిసిపోయి ఆశ్రయం పొందారు. కృష్ణా జిల్లా, విజయవాడ, కాకినాడ ప్రాంతాల్లో కలిపి మొత్తం 31 మంది మావోయిస్టులను అరెస్ట్ చేసినట్లు అదనపు డీజీ (ఇంటెలిజెన్స్) మహేశ్ చంద్ర లడ్డా అధికారికంగా ప్రకటించారు. గత నెల రోజులుగా వీరి కదలికలపై నిఘా పెట్టినట్లు ఆయన వెల్లడించారు.తాజాగా ఆంధ్ర-ఒడిశా సరిహద్దు (ఏవోబీ)లోని అల్లూరి సీతారామరాజు జిల్లా అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు నిర్వహించిన ఆపరేషన్‌లో ఆరుగురు మావోయిస్టులు మరణించారు. వీరిలో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మా, ఆయన భార్య రాజే కూడా ఉన్నారు.

ఇటీవల వరుస ఎన్‌కౌంటర్లు జరగడం, ఛత్తీస్‌గఢ్‌లో భద్రతను కట్టుదిట్టం చేయడంతో, అక్కడి నుంచి తప్పించుకున్న మావోయిస్టులు ఏపీలోని అంతర్గత ప్రాంతాల్లోకి ప్రవేశించి ఉంటారని అధికారులు

అనుమానిస్తున్నారు.ప్రస్తుతం మావోయిస్టులకు ఆశ్రయం కల్పించిన భవన యజమానిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. వీరికి ఎవరు సహకరించారు, ఏవైనా దాడులకు ప్రణాళికలు రచించారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. అయితే, వారి నుంచి ఆయుధాలు, పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నారా లేదా అనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. గతంలో మావోయిస్టుల కార్యకలాపాలు ఉధృతంగా ఉన్న రోజుల్లో కూడా ఏపీలోని ఒక నగరంలో ఇంత పెద్ద సంఖ్యలో నక్సల్స్‌ను అరెస్ట్ చేయడం ఇదే తొలిసారని పోలీసు వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ ఘటనతో రాష్ట్ర పోలీసులు మరింత అప్రమత్తమయ్యారు.

## ఎడిటర్ వ్యూ

## విడదలకు షాకివ్వనున్న జగన్.. ఈసారి ఎక్కడికో తెలుసా?

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మరో కీలక నిర్ణయం తీసుకునే అవకాశముంది. మాజీ మంత్రి విడదల రజనీని మరో నియోజకవర్గానికి పంపాలని నిర్ణయించినట్లు సమాచారం. 2019 ఎన్నికల్లో చిలకలూరి పేట నియోజకవర్గం నుంచి విజయం సాధించిన విడదల రజని వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా జగన్ కేబినెట్ లో పనిచేశారు. అయితే అక్కడ వైసీపీ నేతలకు, నాటి ఎంపీ, ఎమ్మెల్సీకి పడకపోవడంతో 2024 ఎన్నికల్లో విడదల రజనీని గుంటూరు వెస్ట్ నియోజకవర్గానికి ఇన్ ఛార్జిగా నియమించింది. అక్కడి నుంచే పోటీ చేయించింది. అయితే ఆ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ ఓటమి పాలయింది. గుంటూరు వెస్ట్ నుంచి విడదల రజనీ కూడా ఓటమిపాలయ్యారు. అయితే ఆమె తనను తిరిగి చిలకలూరి పేట నియోజకవర్గం ఇన్ ఛార్జి గా నియమించారు.

**పార్టీ పరిస్థితి బాగుపడకపోగా...**

అయితే విడదల రజని వెళ్లిన తర్వాత పార్టీ పరిస్థితి ఏ మాత్రం బాగుపడలేదని పార్టీ నాయకత్వానికి సమాచారం అందినట్లు తెలిసింది. దీంతో చిలకలూరిపేటలో కొత్త వారికి అవకాశం ఇవ్వాలని వైసీపీ నాయకత్వం నిర్ణయించినట్లు తెలిసింది. విడదల రజనీని గుంటూరు జిల్లాలోని రేపల్లెకు విడదల రజనీని పంపే అవకాశాలున్నాయని అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. చిలకలూరిపేట, గుంటూరు వెస్ట్ నియోజకవర్గం కంటే విడదల రజనీకి రేపల్లె సరైన నియోజకవర్గమని జగన్ కూడా భావిస్తున్నారు. దీంతో చిలకలూరిపేటలో కార్యక్రమాలు తగ్గించుకోవాలని రేపల్లెకు వెళ్లేందుకు సిద్ధం కావాలని అధిష్టానం స్పష్టమైన సమాచారం ఇచ్చినట్ల తెలిసింది. ఈనేపథ్యంలో మరోసారి విడదల రజనీ వర్గం తీవ్ర నిరాశలోకి వెళ్లింది.

**త్వరలోనే అధికారిక ప్రకటన...**

మాజీ మంత్రి విడదల రజనీ త్వరలో వైసీపీ ఇంచార్జ్ గా రేపల్లెకు బదిలీ అయ్యే అవకాశాలున్నాయని ఆమెకు ఇప్పటికే సమాచారం ఇచ్చినట్లు పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం. దీంతో విడదల రజనీ ఆశ్చర్యంతో పాటు అసంతృప్తికి గురయ్యారని చెబుతున్నారు.చిలకలూరిపేటలో ఆమె ఎప్పటికీ గెలిచే పరిస్థితి లేదని ఆమె ఎప్పటికీ అక్కడ బలమైన అభ్యర్థి కాలేరన్న అభిప్రాయం బలంగా ఉండటంతో ప్రత్యామ్నాయం చూడాలని జగన్ సిద్ధపడినట్లు చెబుతున్నారు.రేపల్లెలో ప్రస్తుతం ఈపూరు గణేష్ ఇంచార్జ్ గా ఉన్నారు, కానీ ఆయన ఎక్కడా కనిపించడం లేదు. అక్కడ వైసీపీకి నాయకత్వం లేకుండా పోయింది.అది బీసీల నియోజకవర్గం కావడం మత్స్యకార వర్గానికి చెందిన తెలంగాణ ముదిరాజ్ వర్గానికి చెందిన విడుదల రజనీ అయితే మంచి అభ్యర్థి అవుతారని వైసీపీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

## ధాన్యం కొనుగోళ్లలో సరికొత్త రికార్డు.. 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి రూ.560 కోట్లు జమ

రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహిస్తున్నామని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. మంగళవారం నాటికి 32,793 మంది రైతుల నుంచి 2,36,284 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి, వారి ఖాతాల్లో రూ.560.48 కోట్లను జమ చేశామని తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే ఇది 30 శాతం అధికమని ఆయన వెల్లడించారు. విజయవాడ రూరల్ కానూరులోని సివిల్ సప్లైస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ధాన్యం కొనుగోళ్ల పురోగతిని వివరించారు.రైతులు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడుతూ, నిజాయతీగా కొనుగోళ్లు జరుపుతున్నామన్నారు. క్షేత్రస్థాయిలో దాదాపు 16,000 మంది సిబ్బంది ఈ ప్రక్రియలో నిమగ్నమై ఉన్నారని, జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. గత ఏడాది ఇదే సమయానికి 1,81,885 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు జరిగిందని, ఈసారి ప్రణాళికాబద్ధంగా వ్యవహరించడం వల్లే కొనుగోళ్లు పెరిగాయని అన్నారు. ధాన్యం అమ్మిన వారిలో చిన్న, సన్నకారు రైతులతో పాటు 6,600 మంది కౌలు రైతులు కూడా ఉన్నారని వివరించారు.ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో డబ్బులు చెల్లిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటున్నామని మంత్రి మనోహర్ తెలిపారు. ఈ ప్రక్రియను ఒక సవాలుగా తీసుకుని, దేశంలోనే తొలిసారిగా 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామని గర్వంగా చెప్పారు. గుంటూరు జిల్లాకు చెందిన పత్తిపాటి సుబ్బారావు అనే రైతు ఖాతాలో 6 గంటల్లోనే రూ.2.08 లక్షలు, ఏలూరు జిల్లా భీమడోలుకు చెందిన నీలం త్రిమూర్తులు ఖాతాలో 5 గంటల్లోనే డబ్బులు జమ చేశామని ఉదాహరణగా పేర్కొన్నారు.

సాంకేతికతను వినియోగిస్తూ రైతులకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. దేశంలోనే మొదటిసారిగా వాట్సాప్ ద్వారా రైతులు తమ ధాన్యాన్ని ఏ రోజు, ఏ మిల్లుకు అమ్మాలో వారే నిర్ణయించుకునే వెసులుబాటు కల్పించామని తెలిపారు. 73373 59375 నంబర్‌కు 'హాయ్' అని సందేశం పంపితే, షెడ్యూల్ వివరాలు వాట్సాప్‌లోనే వస్తాయని, ఇప్పటివరకు 500 మంది రైతులు ఈ సేవలను వినియోగించుకున్నారని వివరించారు.

రానున్న అల్పపీడన తుపాను హెచ్చరికల నేపథ్యంలో రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి మనోహర్ హామీ ఇచ్చారు. రైతు భరోసా కేంద్రాల్లో 50 వేల టార్పాలిన్లను అందుబాటులో ఉంచామని, ఇప్పటికే 19 వేల టార్పాలిన్లను ఉచితంగా పంపిణీ చేశామని తెలిపారు. గోనె సంచుల కొరత లేకుండా 6.34 కోట్ల గోతాలను సిద్ధం చేశామన్నారు. ఈ సీజన్‌లో 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఎండీ ఎస్. ఢిల్లీ రావు కూడా పాల్గొన్నారు.

## నేడు ఏపీ, తమిళనాడు రాష్ట్రాల్లో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల్లో పర్యటించ నున్నారు. పుట్టపర్తిలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో పాల్గొనడంతో పాటు, కోయంబత్తూరులో జరిగే రైతుల సదస్సులో పీఎం కిసాన్ 21వ విడత నిధులను విడుదల చేయనున్నారు.ఈ పర్యటనపై ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. "నవంబర్ 19న పుట్టపర్తిలో శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకల్లో పాల్గొనడం కోసం ఆంధ్రప్రదేశ్‌లోని నా సోదర సోదరీమణుల వద్దకు వెళ్లాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను" అని పేర్కొన్నారు. సత్యసాయి బాబా సమాజ సేవను, ఆధ్యాత్మిక చైతన్యాన్ని గుర్తు చేసుకున్నారు.షెడ్యూల్ ప్రకారం, ప్రధాని బుధవారం ఉదయం 10 గంటలకు పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయం చేరుకుని, శ్రీ సత్యసాయి బాబా మహాసమాధిని సందర్శించి నివాళులర్పిస్తారు. అనంతరం 10:30 గంటలకు జరిగే శత జయంతి ఉత్సవాల్లో పాల్గొంటారు. ఈ సందర్భంగా సత్యసాయి బాబా గౌరవార్థం ఒక స్మారక నాణెం,

ప్రత్యేక స్టాంపులను విడుదల చేసి, సభను ఉద్దేశించి ప్రసంగిస్తారు.అక్కడి నుంచి ప్రధాని మోదీ తమిళనాడులోని కోయంబత్తూరుకు బయలుదేరి వెళతారు. మధ్యాహ్నం 1:30 గంటలకు 'దక్షిణ భారత సహజ వ్యవసాయ సదస్సు 2025'ను ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా 9 కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూర్చేలా పీఎం కిసాన్ పథకం 21వ విడత కింద రూ. 18,000 కోట్లకు పైగా నిధులను విడుదల చేస్తారు. ఈ సదస్సులో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా దక్షిణాది రాష్ట్రాల నుంచి సుమారు 50,000 మంది రైతులు, నిపుణులు పాల్గొననున్నారు.

## ఓటమికి బాధ్యత వహిస్తూ మౌనదీక్ష చేపట్టబోతున్న ప్రశాంత్ కిశోర్

- మొదటి పేజి తరువాయి

లక్ష్యంతో కొత్త పాత్ర పోషించాం. కానీ ప్రజలు మమ్మల్ని తిరస్కరించారు. మా ఆలోచనల్లోనే ఎక్కడో లోపం ఉండి ఉంటుంది. వంద శాతం బాధ్యత నాదే. చాలా నిజాయతీగా ప్రయత్నించాం, కానీ విఫలమయ్యాం. ఈ నిజాన్ని అంగీకరించడానికి ఎలాంటి ఇబ్బంది లేదు" అని ప్రశాంత్ కిశోర్ అన్నారు. గత మూడేళ్లుగా తన శక్తినంతా ధారపోసి పనిచేసినా ఫలితం దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు.అయితే, తాను వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని పీకే స్పష్టం చేశారు. బీహార్‌ను బాగు చేయాలనే తన సంకల్పం నెరవేరే వరకు పోరాటం కొనసాగిస్తానని తెలిపారు. "నేను తప్పులు చేసి ఉండొచ్చు, కానీ ఎలాంటి నేరం చేయలేదు. కులాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టలేదు. హిందూ-ముస్లిం రాజకీయాలు చేయలేదు. డబ్బులిచ్చి ఓట్లు కొనే నేరానికి పాల్పడలేదు" అని వ్యాఖ్యానించారు.ఇటీవల జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేసిన ప్రశాంత్ కిశోర్ పార్టీ జన్ సురాజ్.. ఒక్క స్థానంలో కూడా గెలవలేకపోవడమే కాకుండా, అభ్యర్థులంతా డిపాజిట్లు కోల్పోవడం గమనార్హం.

## మావోయిస్టు కీలక నేత హిడ్మా మృతి... నిర్ధారించిన పోలీసులు

- మొదటి పేజి తరువాయి

సభ్యుడు మాధ్వి హిడ్మా మృతిచెందారు. హిడ్మాతో పాటు ఆయన భార్య రాజీ, మరో నలుగురు మావోయిస్టులు పోలీసుల ఎదురుకాల్పుల్లో మరణించారు. ఈమేరకు హిడ్మా, రాజే మరణించిన విషయాన్ని పోలీసులు నిర్ధారిస్తూ వారి మృతదేహాల ఫొటోలను రిలీజ్ చేశారు. ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దుల్లో మావోయిస్టుల కదలికలకు సంబంధించి కచ్చితమైన సమాచారంతో మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు ఈరోజు ఉదయం కూంబింగ్ చేపట్టాయని ఏపీ డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా తెలిపారు.

**గెరిల్లా దాడుల వ్యూహకర్త..**

చిన్న వయసులోనే మావోయిస్టు కేంద్ర కమిటీకి ఎంపికైన హిడ్మా.. గెరిల్లా దాడుల వ్యూహకర్తగా పేరొందారు. ఆయన స్వస్థలం ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా పూర్వాటి గ్రామం. పీపుల్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ కమాండర్‌గా, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడిగానూ హిడ్మా పనిచేశారు.

**మృతులు..**

మద్వి హిడ్మా, ఆయన భార్య రాజే, అనుచరులు మల్లా, దేవే, చెల్లూరి నారాయణ అలియాస్ సురేశ్, టెక్ శంకర్.

## పుట్టపర్తిలో సచిన్ టెండూల్కర్ ను కలిసిన ఏపీ మంత్రి నారా లోకేశ్

- మొదటి పేజి తరువాయి

సచిన్‌ను కలవడం ఒక గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ భేటీలో క్రికెట్, ఆంధ్రప్రదేశ్‌లో క్రీడల అభివృద్ధి, శ్రీ సత్యసాయి బాబా బోధనలు వంటి పలు అంశాలపై చర్చ జరిగిందని వివరించారు.ఈ సందర్భంగా క్రికెట్ ఆటలో కాలక్రమేణా వచ్చిన మార్పులు, సచిన్ అద్భుతమైన కెరీర్‌కు సంబంధించిన మధుర జ్ఞాపకాలను ఇరువురూ పంచుకున్నట్లు లోకేశ్ వెల్లడించారు. అలాగే, ఆంధ్రప్రదేశ్‌లో క్రీడలను, ముఖ్యంగా క్రికెట్‌ను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సచిన్‌కు వివరించినట్లు తెలిపారు. రాష్ట్రంలో క్రీడాకారులకు మెరుగైన వసతులు కల్పించేందుకు తీసుకుంటున్న చర్యలను కూడా ప్రస్తావించినట్టు తెలిపారు. శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల నేపథ్యంలో ఆయన జీవితం, బోధనలు, మానవాళికి ఆయన అందించిన నిస్వార్థ సేవ గురించి కూడా తాము మాట్లాడుకున్నట్లు లోకేశ్ పేర్కొన్నారు.రేపు పుట్టపర్తిలో సత్యసాయి శతజయంతి వేడుకలు జరగనున్నాయి. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, తదితర ప్రముఖులు హాజరవుతున్నారు. ఈ కార్యక్రమం కోసం నారా లోకేశ్ కూడా పుట్టపర్తి చేరుకున్నారు. సచిన్ కూడా పుట్టపర్తి సత్యసాయిబాబా ఆరాధకుడు కావడంతో, ఆయన కూడా పుట్టపర్తి విచ్చేశాడు. ఈ క్రమంలోనే సచిన్ ను నారా లోకేశ్ కలిశారు. లోకేశ్ వెంట మంత్రులు పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్ కూడా ఉన్నారు.

## నేడు సత్యసాయి, కడప జిల్లాల్లో సీఎం చంద్రబాబు పర్యటన

- మొదటి పేజి తరువాయి

కేంద్రాన్ని సందర్శిస్తారు. అనంతరం రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొని వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకుంటారు. ప్రభుత్వ కార్యక్రమం ముగిసిన తర్వాత స్థానిక పార్టీ కేడర్‌తో సమావేశమై, రాత్రికి అమరావతికి తిరిగి రానున్నారు.

## ఉగ్రవాదం నుంచి ప్రజలను రక్షించుకునే హక్కు భారత్‌కు ఉంది

- మొదటి పేజి తరువాయి

రష్యాలో జరిగిన షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ సమ్మిట్‌లో ఆయన ఉగ్రవాదానికి వ్యతిరేకంగా గట్టిగా మాట్లాడారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా దానిని సహించకూడ దని ఆయన అన్నారు. ఉగ్రవాదం విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థించే ధోరణి ఉండకూడదని ఆయన తేల్చి చెప్పారు. ఉగ్రవాదాన్ని ఏమాత్రం సహించరాదని స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడం అనేది ఉమ్మడి ప్రాధాన్యంగా ఉండాలని సూచించారు. ఉగ్రవాదంపై రాజీలేని పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా జైశంకర్ రష్యాలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్‌సీవో సదస్సులో పాల్గొన్నారు. అంతకుముందు రష్యా విదేశాంగ మంత్రి సెర్గి లావ్రోవ్‌తో ఆయన సమావేశమయ్యారు. ఇరువురు ద్వైపాక్షిక, ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై చర్చలు జరిపినట్లు సమాచారం.

## ఐబొమ్మ రవి కేసులో ఈడీ రంగప్రవేశం...

- మొదటి పేజి తరువాయి

లేఖ రాశారు. పోలీసుల నుంచి వివరాలు అందిన వెంటనే ఈడీ అధికారులు తమ విచారణను అధికారికంగా ప్రారంభించనున్నారు.ఐ-బొమ్మ వెబ్‌సైట్ నిర్వాహకుడు ఇమ్మడి రవికి బెట్టింగ్ యాప్‌ల ప్రకటనల ద్వారా భారీగా నిధులు అందినట్లు గతంలో పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. అంతేకాకుండా, ఓ క్రిప్టో వాలెట్ నుంచి రవికి చెందిన ఎన్నారై ఖాతాకు ప్రతి నెలా రూ.15 లక్షలు బదిలీ అయినట్లు కూడా గుర్తించారు. ఈ నేపథ్యంలోనే విదేశీ నిధుల ప్రవాహం, హవాలా లావాదేవీలపై ఈడీ దృష్టి సారించింది.

ఇప్పటికే పోలీసులు నిందితుడు రవికి చెందిన బ్యాంకు ఖాతాల్లోని సుమారు రూ.3.5 కోట్లను ఫ్రీజ్ చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఈడీ ఎంట్రీతో నిందితుడి బ్యాంకు ఖాతాల నిర్వహణ, నిధుల మళ్లింపుపై పూర్తి స్థాయిలో విచారణ జరగనుంది.

## ఉద్యోగాలకే మా ప్రాధాన్యం.. రేడియేషన్ భయాలు లేవు

- మొదటి పేజి తరువాయి

లోకేశ్ అన్నారు.ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, రాష్ట్రంలో ప్రపంచ స్థాయి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) హబ్‌లను నిర్మించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ హబ్‌ల ద్వారా నూతన ఆవిష్కరణలు ఊపందుకుంటాయని, సాంకేతికంగా రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ లక్ష్యం కేవలం పెట్టుబడులను ఆకర్షించడమే కాదని, తద్వారా యువతకు ఉపాధి కల్పించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమని ఆయన పేర్కొన్నారు.

## ఏపీలో ఇక ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య బీమా

ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి కుటుంబానికీ ఆరోగ్య భద్రత కల్పించే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం 'యూనివర్సల్ హెల్త్ పాలసీ' అనే బృహత్తర పథకానికి శ్రీకారం చుట్టిందని ఏపీ బయోడైవర్సిటీ బోర్డు ఛైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్ తెలిపారు. ఈ విధానం ద్వారా పేద, ధనిక అనే తేడా లేకుండా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికీ రూ.25 లక్షల వరకు వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని ఆయన స్పష్టం చేశారు.మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రూ.5 లక్షల లోపు వార్షికాదాయం ఉన్న కుటుంబాలకు రూ.2.50 లక్షల వరకు బీమా సంస్థ ద్వారా క్యాష్‌లెస్ వైద్యం అందుతుందని, ఆపై అయ్యే ఖర్చును రూ.25 లక్షల వరకు డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ భరిస్తుందని వివరించారు. ఈ పాలసీతో రాష్ట్రంలోని 1.63 కోట్ల కుటుంబాలకు మేలు జరుగుతుందని అన్నారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆరోగ్యశ్రీ కింద వేర్వేరు ప్యాకేజీలు, రేట్లతో ప్రజలను గందరగోళానికి గురిచేశారని విజయ్ కుమార్ ఆరోపించారు. కానీ, కూటమి ప్రభుత్వం అన్నింటినీ ఒకే ప్యాకేజీ కిందకు తీసుకొచ్చి, అందరికీ ఒకే ప్రమాణాలతో నాణ్యమైన వైద్యం అందిస్తుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 2,493 నెట్‌వర్క్ ఆసుపత్రుల్లోని 31 సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో ఈ సేవలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.ఈ మార్పుల వల్ల ప్రస్తుత లబ్ధిదారులకు ఎలాంటి నష్టం జరగదని, ఆరోగ్యశ్రీ ఉద్యోగుల భద్రతకు కూడా ఢోకా లేదని హామీ ఇచ్చారు. పాలసీ నిర్వహణ కోసం రాష్ట్రాన్ని శ్రీకాకుళం నుంచి ఎన్టీఆర్ జిల్లా వరకు జోన్-1గా, గుంటూరు నుంచి రాయలసీమ వరకు జోన్-2గా విభజించినట్లు చెప్పారు. "ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. ఈ యూనివర్సల్ హెల్త్ పాలసీతో ఏపీని దేశంలోనే ఆరోగ్య రోల్ మోడల్‌గా నిలపడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం" అని విజయ్ కుమార్ అన్నారు.

# చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను వాడుకలోకి తేవాలి

ఎంపీడీవో ఏ రాజు



**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 18:**చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను వాడుకలోకి తేవాలని ఎంపీడీవో ఏ రాజు అన్నారు. మండల కేంద్రమైన ఆలమూరు పసుపులేటి గూడెం వద్ద ఉన్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని మంగళవారం సచివాలయం సిబ్బందితో కలిసి ఆయన పరిశీలించి, స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. తడిచెత్త, పొడిచెత్త వేరుచేసే ప్రక్రియ గురించి ఇంటి యజమానులను ఆరాతీశారు. ప్రతిరోజు గృహపకరణలో ఏర్పడే చెత్తను భద్రపరిచి పారిశుధ్య కార్మికులకు అందించాలని సూచించారు.గ్రామంలో డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్తను ప్రతి శుక్రవారం క్లీన్ చేసే విధానాన్ని పంచాయితీ కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఎక్కడా కూడా డ్రైవేజీలో చెత్త నిల్వ లేకుండా చూడాలని ఆదేశించించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.


# పెన్ పవర్
## ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు


# జగ్గంపేటలో కానరాని గ్రంథాలయ వారోత్సవాలు








- రెగ్యులర్ గ్రంథాలయాధికారి లేకపోవడమే కారణం..?
- శిధిలావస్థకు చేరిన జగ్గంపేట గ్రంథాలయం
- స్లాబు పెచ్చులూడిపోయి లోనికి చేతున్న వర్షపునీరు
- సరిపడా కుర్చీలు లేక పాఠకులు ఇబ్బంది
- పేపర్లు స్టోర్ చేసేందుకు కబోర్డులు లేనివైనం

**జగ్గంపేట, పెన్ పవర్, నవంబరు 18:** రాష్ట్ర వ్యాప్తంగా గ్రంథాలయ వారోత్సవాలు జరుగుతున్న వేళ జగ్గంపేట గ్రంథాలయంలో ఎటువంటి సందడి లేదు. వారోత్సవాలు జరగక గ్రంథాలయం వెలవెలబోతుంది. కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గ కేంద్రం జగ్గంపేటలో 2003లో గ్రంథాలయం ప్రారంభించారు. ఇప్పటికి 23 సంవత్సరాలు పూర్తయింది. అయితే ప్రస్తుతం జగ్గంపేట గ్రంథాలయం శిధిలావస్థకు చేరుకుని స్లాబులు పెచ్చులూడిపోయి వర్షపు నీరు లోనికి చేరుతుంది. గ్రంథాలయంలో కనీస సౌకర్యాలు లేవు. స్థానిక నాయకులు, అధికారులు ఇటీవల గ్రంథాలయాన్ని పరిశీలించారు. మరమ్మతులు చేయడానికి ఎస్టిమేషన్ సిద్ధం చేయగా సుమారు రూ.10లక్షలకు పైగా ఖర్చుయ్యే అవకాశం ఉందని నివేదిక తయారుచేశారు. అలాగే గ్రంథాలయంలో కూర్చునేందుకు గతంలో ఏర్పాటు చేసిన బల్లలపై పాత పేపర్లు ఉంచి మూలన పెట్టేయడంతో గ్రంథాలయానికి వచ్చే పాఠకులకు కూర్చునేందుకు లేకుండాపోయాయి. కుర్చీలు కనీసం పది కూడా లేకపోవడంతో పాఠకులు ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా గ్రంథాలయంలో మరుగుదొడ్డి సౌకర్యం కూడా లేకపోవడంతో సీనియర్ సిటిజన్స్, గ్రంథాలయ అధికారి, సిబ్బంది అవస్థలు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా పాత పేపర్లు పెట్టేందుకు పూర్తిస్థాయిలో కబోర్డులు కూడా లేకపోవడంతో బల్లలపైనే పెట్టాల్సి వస్తుంది. గత మూడు సంవత్సరాలుగా పేపర్లు ఇలా ఉండిపోవడంతో పేపర్లకు చెద పట్టేస్తుంది.

**జగ్గంపేటలో జరగని గ్రంథాలయ వారోత్సవాలు**

జగ్గంపేట నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటలో ఈ సంవత్సరం గ్రంథాలయ వారోత్సవాలు జరగడంలేదు. గ్రంథాలయం ఉన్న ప్రతీ చోట ప్రతీ సంవత్సరం నవంబరు 14 నుంచి 20వతేదీ వరకు వారోత్సవాలు నిర్వహిస్తారు. రోజుకొక కార్యక్రమం చొప్పున చేస్తారు. విద్యార్థులను గ్రంథాలయానికి తీసుకొచ్చి గ్రంథాలయంలోని వివిధ రకాల పుస్తకాలు, గ్రంథాలయ నిర్వాహణ తదితర వాటిపై అవగాహన కల్పిస్తారు. గ్రంథాలయం తరుపున విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందిస్తారు. అలాంటిది గ్రంథాలయ వారోత్సవాలు మాటే లేకపోవడంతో పలువురు పాఠకులు, విద్యార్థులు నిరాశ వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత సమాజంలో అందరూ ఫోన్లకు బానిసలైపోవడంతో గ్రంథాలయం యొక్క విలువ ఎవరికీ తెలియడంలేదు. మామూలు రోజుల్లో గ్రంథాలయానికి సీనియర్ సిటిజన్స్, ఒకరో ఇద్దరో ఎగ్జామ్స్ కి ప్రిపేర్ అయ్యేవారు తప్ప ఇంకెవరూ రావడంలేదు. కనీసం గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించినా విద్యార్థులు గ్రంథాలయానికి వచ్చే అవకాశముండేదని పలువురి అభిప్రాయం.



**రెగ్యులర్ గ్రంథాలయాధికారి లేకపోవడమే ప్రధాన కారణం**

జగ్గంపేట గ్రంథాలయాధికారిగా పనిచేసిన ఉదయ్ భాస్కర్ ఈ సంవత్సరం జూన్ లో పదవీవిరమణ పొందడంతో ఆయన స్థానంలో రెగ్యులర్ గ్రంథాలయ అధికారిగా ప్రభుత్వం ఎవరినీ నియమించలేదు. ఇన్చార్జి గ్రంథాలయాధికారిగా ఏలేశ్వరం గ్రంథాలయాధికారి కె.సత్యనారాయణ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆయన ఏలేశ్వరం, జగ్గంపేటలో ఏకకాలంలో విధులు నిర్వహించడం వల్ల ఆయన జగ్గంపేటలో వారోత్సవాలు నిర్వహించడానికి వీలుకుదరడంలేదు. రెగ్యులర్ గ్రంథాలయాధికారి లేకపోవడమే వారోత్సవాలు నిర్వహించకపోవడానికి ప్రధానకారణంగా తెలుస్తుంది. దీనికితోడు స్థానికుల నుంచి ఎటువంటి సహకారం లేక పోవడంతో వారోత్సవాలు నిలిచిపోయినట్లు పలువురి వాదన. నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటలో ఇంతమంది ప్రజా ప్రతినిధులు ఉండి కూడా గ్రంథాలయ వారోత్సవాల నిర్వహణకు ముందుకు రాకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది.



# పోలీసుల ఎదురుకాల్పుల్లో ఆరుగురు మృతి

**అడిషనల్ డీజీపీ మహేష్ చంద్ర లడ్డా**






**అల్లూరి జిల్లా ప్రతినిధి, పెన్ పవర్, నవంబర్ 18:**అల్లూరి జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో మంగళవారం జరిగిన మావోయిస్టులు పోలీసుల ఎదురుకాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు అడిషనల్ డీజీపీ మహేష్ చంద్ర లడ్డా స్పష్టం చేశారు. మావోయిస్టు పోలీసుల ఎదురుకాల్పుల అనంతరం ఆయన రంపచోడవరంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ఆపరేషన్ కగార్ నేపథ్యంలో పొరుగు రాష్ట్రాల నుండి ఏఓబి గుండా రాష్ట్రంలోకి మావోయిస్టులు ప్రవేశిస్తున్నట్లు సమాచారం అందడంతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేపట్టడం జరిగిందన్నారు. చతిస్గడ్ నుండి మావోయిస్టులు మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో ఉన్నట్లు సమాచారం అందడంతో విస్తృతంగా అల్లూరి జిల్లా పోలీసులు జల్లెడ పట్టడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం 6 గంటల నుండి 7 గంటల సమయం మధ్యలో ఇరుపక్షాలు ఎదురుపడటంతో కాల్పులు ప్రారంభమయ్యాయి. ఈ ఎదురుకాల్పుల్లో కేంద్ర కమిటీ సభ్యుడు మావోయిస్టు అగ్ర నేత మేడం హిద్మా, అతని భార్య రాజక్క మరో నలుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు ఆయన వెల్లడించారు. అలాగే రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మావోయిస్టులు తలదాచుకున్నట్లు సమాచారం అందడంతో దాడులు నిర్వహించడం జరుగుతుందన్నారు. విజయవాడలో 27 మందిని ఏలూరులో 15 మందిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని, కాకినాడ తదితర ప్రాంతాల్లో మరి కొంతమందిని అదుపులో తీసుకునే అవకాశం ఉందన్నారు. ఎదురుకాల్పుల అనంతరం మరి కొంతమంది తప్పించుకున్నట్లు తెలుస్తుందని వారికోసం గాలింపు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. సంఘటన స్థలం నుండి రెండు ఏకే 47 గన్స్, ఒక పిస్టల్, ఒక రివాల్వర్, ఒక సింగిల్ వెపన్ మరి కొంత పేలుడు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

# విద్య, పరిశోధనలో ప్రభుత్వ కళాశాల అభివృద్ధి ప్రశంసనీయం

**కళాశాల అకడమిక్ పురోగతిపై కలెక్టర్ కీర్తి చేకూరి సమీక్ష**



**రాజమహేంద్రవరం, పెన్ పవర్ నవంబర్ 18**:రాష్ట్ర మానవ వనరుల, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ పర్యటన నేపథ్యంలో, తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మంగళవారం ప్రభుత్వ కళాశాల (ఆటనమస్), ను సందర్శించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి కళాశాల అకడమిక్ ప్రగతి, పరిశోధనా వాతావరణం, విద్యార్థుల వినూత్న ఆలోచనలకు అనుకూలంగా ఏర్పాటుచేస్తున్న సౌకర్యాలను సమీక్షించి, కళాశాల చేస్తున్న కృషిని ప్రశంసించారు. ముందుగా ఆర్ట్స్ కళాశాల ప్రారంభ ద్వారం, ఇంక్యూబేషన్, ఇన్నోవేషన్ ఎంటర్ప్రె న్యూర్షిప్ బ్లాక్‌ను సందర్శించి విద్యార్థులు అభివృద్ధి చేసిన ప్రాజెక్టులు, స్టార్టప్ ఆలోచనలు, ఇన్నోవేటివ్ నమూనాలను పరిశీలించారు. అనంతరం అరకు కాఫీ హబ్‌లో విద్యార్థులు నిర్వహిస్తున్న ప్రాసెసింగ్ బ్రూయింగ్ విధానాలను ఆరా తీసి ప్రశంసించారు. స్కానర్ ద్వారా చెల్లింపు చేసారు. డా. సి.వి. రమన్ అంతర్జాతీయ పరిశోధన కేంద్రం, నానోటెక్నాలజీ , అడ్వాన్స్డ్ మెటీరియల్స్ రీసెర్చ్ ల్యాబ్‌లను పరిశీలించి జరుగుతున్న ప్రయోగాలు, పరిశోధన కార్యక్రమాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. క్యాంపస్‌లోని లైబ్రరీని సందర్శించిన కలెక్టర్ మార్కస్ , డార్విన్ న్యూటన్ పుస్తకాలు సేకరణలు ఆశ్చర్య%శీ% కలిగించిందన్నారు. పాత విలువైన పుస్తకాలను పరిశీలించి, వాటిని ప్రమాణాలతో పరిరక్షిస్తున్న విధానాన్ని అభినందించారు. విద్యార్థుల అధ్యయనం, పరిశోధన, ఆవిష్కరణాత్మక ఆలోచనలను ప్రోత్సహిస్తూ కళాశాల చేస్తున్న ప్రయత్నాలు అత్యంత ప్రశంసనీయం అని పేర్కొన్నారు.కలెక్టర్ వెంట ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా. రామచంద్రరావు, ఎన్ ఆర్ సి కో ఆర్డినేటర్ డా. సంజీవ్, ఎన్.సి.సి కోఆర్డినేటర్ డా. యూసుఫ్ బాషా , ఐ క్యూ కోఆర్డినేటర్ డా. అన్నపూర్ణ, అకడమిక్ కోఆర్డినేటర్ డా. రాజేశ్వరి, రెడ్ క్రాస్ కో ఆర్డినేటర్ రవితేజ , పి ఆర్వో డా. జల్ల సురేశ్, అన్ని విభాగాల హెడ్ లు, కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం లక్ష్యంగా ప్రజా దర్బార్

**ప్రతి అర్జీపై తక్షణ చర్యలు తీసుకుంటాం: మంత్రి వాసంశెట్టి సుభాష్**





**రామచంద్రపురం, పెన్ పవర్, నవంబర్ 18:**ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం లక్ష్యంగా ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. మంగళవారం రామచంద్రపురం మంత్రి క్యాంపు కార్యాలయంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవిల్లి శివ ఆధ్వర్యంలో ఈ దర్బార్ జరిగింది. వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను, అర్జీలను మంత్రి సుభాష్‌కు సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా దర్బార్‌లో అందిన ప్రతి అర్జీని ప్రామాణికంగా పరిశీలించి తక్షణ నిర్ణయాలు తీసుకుంటామని స్పష్టం చేశారు. తాను అందుబాటు లో లేని సమయంలో ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మండలాల పార్టీ అధ్యక్షులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు. పార్టీ నాయకులు ప్రజల సమస్యలను సమన్వయం చేస్తూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కీలక పాత్ర పోషించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ వైస్ చైర్మన్ దడాల నాగార్జున, కవల నానాజీ, కంచుమర్తి బాబురావు, కూటమి పార్టీ కార్యకర్తలు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన అర్జీదారులు పాల్గొన్నారు.

# ప్రముఖ పుణ్యక్షేతుల దర్శించిన జనసేన నాయకులు..

మార్కెట్ యాడ్ వైస్ చైర్మన్, డైరెక్టర్ నియమించినందుకు.



**కోరుకొండ, పెన్ పవర్, నవంబర్ 18**: ప్రముఖ పుణ్యక్షేత్రాలను దర్శించిన రాజానగరం జనసేన పార్టీ నాయకులు ఈ సందర్భంగా మంగళవారం ఉదయం రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఆశీస్సులతో అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మరియు డైరెక్టర్ గా ముక్క రాంబాబు, యర్రంశెట్టి పోలారావు ను నియమించిన సందర్భంగా కలియుగ దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని మరియు ప్రముఖ శైవక్షేత్రం శ్రీ జ్ఞానప్రసున్నా%శీ%భ సమేత శ్రీకాళహస్తిస్వర స్వామివారిని దర్శించికుని రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో నియోజకవర్గం అన్ని విధాలా ఆభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే బలరాముడి దంపతులకు ఆ శివకేశవులు ఆయురారోగ్య అష్టఐశ్వర్యాలు సుఖశాంతులు కలుగజేయాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలియజేశారు.

# నగరపాలక సంస్థకు జల సంచాయ్ అవార్డు

**ఢిల్లీలో కమిషనర్ రాహుల్ మీనా కు కేంద్రమంత్రి అవార్డు ప్రదానం**



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 18:**కేంద్ర జలశక్తి శాఖ ప్రకటించిన 6వ జాతీయ జల అవార్డులు-2024 లో జల్ సంచాయ్-జన్ భాగీదారీ విభాగం లో రాజమహేంద్రవరం నగరం జాతీయ స్థాయిలో నాల్గవ ర్యాంకును సొంతం చేసుకుంది. ఈ మేరకు న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్లో మంగళవారం జరిగిన అవార్డుల ప్రదానోత్సవ వేడుకలలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి చంద్రకాంత్ రఘునాథ్ పాటిల్ నగర కమిషనర్ రాహుల్ మీనా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన జల సంరక్షణ పనులకు జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం గర్వంగా ఉందని కమిషనర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన నగరపాలక సంస్థ మొత్తం 13,298 నీటి సంరక్షణ పనులు పూర్తిచేసి ఈ ఘనతను సాధించినట్లు వెల్లడించారు. ఈ క్యాటగిరీ కింద లభించిన అవార్డుకు రూ.2 కోట్ల నగదు పురస్కారం లభిస్తుందన్నారు. నగరపాలక సంస్థ చరిత్రలో ఈ పురస్కారం ఓ కీలక మైలురాయిని,ఈ అవార్డు రానున్న రోజుల్లో చేపట్టే పనులకు మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. ఈ ఘనత సాధించడంలో ముఖ్యంగా నగరపాలక ఇంజనీరింగ్, ప్లానింగ్ అధికారులు, సిబ్బంది పాత్ర అభినందనీయమన్నారు. నీటి సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం, వర్షపు నీటిని ఒడిసి పట్టడం, భూగర్భజలాల పెంపు అనే మూడు ప్రధాన లక్ష్యాలతో ఈ విజయం సాధ్యమైందని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ ఎం.వి.కె.మాధవి, ఏఈ వి.వెంకటేష్ పాల్గొన్నారు.

## 40వ జాతీయ పోస్టల్ టి టి ఛాంపియన్ షిప్‌లో ఆచంట ఉమేష్ కు గోల్డ్ మెడల్



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 18:**విశాఖపట్నంలో ఈనెల 10 నుండి 15 వరకు ఎస్ 3 స్టేడియంలో జరిగిన 40వ జాతీయ పోస్టల్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో రాజమండ్రికి చెందిన ఆచంట ఉమేష్ టీమ్ విభాగంలో గోల్డ్ మెడల్ ను సాధించారు. ఈ ఛాంపి యన్‌షిప్ కోసం నవంబర్ 1 నుండి 8 వరకు హైదరాబాద్‌లో జరిగిన కోచింగ్ క్యాంపులో పాల్గొని, అనంతరం విశాఖపట్నంలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చారు. ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా 27 రాష్ట్రాల సర్కిల్స్ పాల్గొన్నాయి. ఫైనల్స్‌లో తమిళనాడుని ఓడించి గోల్డ్ మెడల్‌ను దక్కించు కున్నారు. కే. పవన్‌తో కలిసి డబుల్స్ విభాగంలో సిల్వర్ మెడల్ ను కూడా సాధించారు. ఈ అవార్డు ప్రధానో త్సవంలో, ఉమేష్‌కు గోల్డ్ మెడల్‌ను ఆంధ్రప్రదేశ్ సర్కిల్ చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్ శ్రీమతి బి పి శ్రీదేవి అందించారు.

ఆచంట ఉమేష్ ఇప్పటివరకు 30 కి పైగా జాతీయ క్రీడల్లో పాల్గొని, జాతీయ పోస్టల్, జాతీయ సివిల్ సర్వీసెస్ పోటీలలో 10 మెడల్స్ సాధించిన అనుభవజ్ఞుడైన క్రీడాకారుడు.

ఈ సందర్భంగా ఆచంట ఉమేష్ మాట్లాడుతూ, టేబుల్ టెన్నిస్, మౌంటేనీరింగ్ రంగాల్లో నిరంతర సహకారం అందిస్తున్న

పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ కి, ఎం ఎల్ ఏ అదిరెడ్డి వాసుకి, ఎం ఎల్ సి సోము వీర్రాజు, మాజీ ఎం ఎల్ ఏ అకుల సత్యనారాయణ, రాజానగరం ఎం ఎల్ ఏ బత్తుల బాలరామకృష్ణ కి, ఎం ఎల్ ఏ గొరంట్ల బుచ్చయ్య చౌదరి కి, మాజీ ఎం ఎల్ ఏ జక్కంపూడి రాజా , మాజీ గూడా చైర్మన్ గన్నీ కృష్ణ కి, మాజీ ఏపీ టీటీ పి అధ్యక్షుడు భాస్కర్ రామ్ కి ధన్యవాదాలు తెలిపారు.

## 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా వ్యాసరచన పోటీలు





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 18.** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని తాడేపల్లిగూడెం ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయంలో వ్యాసరచన పోటీలు శనివారం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రంథాలయ అధికారి వి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ పోటీల్లో తాడేపల్లిగూడెం పరిధిలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు, విద్యార్థినీలు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొత్తం 100 మంది వరకు పాల్గొనగా, 6వ, 7వ తరగతి విద్యార్థులకు 'పర్యావరణ కాలుష్య నివారణ' అనే అంశంపై వ్యాసరచన, 8వ, 9వ, 10వ తరగతుల వారికి 'నేను-నా దేశం' అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించారు.

పోటీకి న్యాయనిర్ణేతలుగా గరికపాటి బాపయ్య శర్మ, ప్రతి వీరాస్వామి, ఏవి లక్ష్మణరావు, ఏ. జనార్దన్ రావు మరియు ఏ. జాను బాబు పాల్గొన్నారు. విజేతలకు త్వరలో బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పై ప్రజల తరుపున పోరాటం

**38,40,41 వ వార్డు రచ్చబండ కార్యక్రమంలో మాజీ ఎంపీ భరత్**



**రాజమహేంద్రవరం, పెన్ పవర్ నవంబరు 18:** రాష్ట్రం లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ఆద్వర్యం లో 38,40,41 వ వార్డులలో బాబు షూరిటి మోసాలపై స్థానిక సీతంపేట సెంటర్ దగ్గర రచ్చబండ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా మాజీ ఎంపీ భరత్ మాట్లాడుతూ, చంద్రబాబు ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చకుండా మోసం చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ ను అడ్డుకోడానికి జగనన్న పిలుపు మేరకు ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి, కోటి సంతకాల సేకరణ చేస్తున్నామని తెలిపారు. ఇంచార్జ్లు కట్టా వెంకటేష్ మిత్ర బృందం ఏర్పాటు చేశారని అభినందించారు. ప్రభుత్వ ఆస్తులను అన్యాక్రాంతం చేస్తూ తన మనుషులకు అమ్ముకుంటుటే జగనన్న పార్టీ చూస్తూ ఊరుకోదని ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని భరత్ అన్నారు.

ర్యాలీ లో పాల్గొన్న తన మీద, సుమారు 26 మంది మీద కేసులు పెట్టడం జరిగిందని, ఇప్పటికీ 10 కేసులు పెట్టారని, 100 పెట్టిన భయపడేది లేదన్నారు. నీచ రాజకీయాలను మానాలని ఈవీఎం ఎమ్మెల్యే కు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి సిటీ నాయకులు, కార్యాకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## 45 వ డివిజన్ లో జమున స్కూల్ ను తనిఖీ చేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్,18:**
విద్యా బోధనలు ఎలా ఉన్నాయంటూ, ఉపాధ్యాయులు పాఠాలు ఎలా చెబుతున్నారు, సౌకర్యాలు అన్నీ ఉన్నాయా లేదా అంటూ విద్యార్థులను సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆరా తీశారు. స్థానిక 45వ డివిజన్ ఇందిరా నగర్‌లోని జమున మున్సిపల్ ఉన్నత పాఠశాలను మంగళవారం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్థానిక నాయకులతో కలిసి తనిఖీ చేశారు. విద్యార్థుల తినే మధ్యాహ్న బోజనం నాణ్యతను పరిశీలించి రుచి చూశారు. పాఠశాలలో గతంలో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్‌ను పరిశీలించి మంచి నీరు తీరును చూశారు. 10వ తరగతి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు పాఠశాలు సక్రమంగా చెబుతున్నారా లేదా, పాఠశాలలో మౌలిక సదుపాయాలు ఉన్నాయా లేదా తదితర అంశాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఎవరైనా ఆకతాయిలు అసభ్యకరంగా ప్రవర్తిస్తే వెంటనే తమ దృష్టికి తీసుకువాలంటూ విద్యార్థినులకు సూచించి చెప్పారు. ఎటువంటి అసౌకర్యానికి గురైనా తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని, బాగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని విద్యార్థులకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సూచించారు. ఉమాకోటిలిం గేశ్వరస్వామి ఆలయం చైర్మన్ కొయ్యల రమణ, నగర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి మొకమాటి సత్యనారాయణ, ఉపాధ్యాయులు తదితరులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

## ఆరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 8వ ప్రకృతి వైద్య దినోత్సవం నిర్వహణ



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 18.** ప్రకృతి వైద్య దినోత్సవం సందర్భంగా తాడేపల్లిగూడెం చెట్ల రోడ్డులోని ఆరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆరా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, యోగ గురువు కరిబండి రామకృష్ణ మాట్లాడుతూ ప్రకృతి వైద్య విధానాలు మరియు యోగ దివ్యమైన డ్రగ్‌లెస్ థెరపీలు అని, ఇవి అనుసరిస్తే డిసీజ్ ఫ్రీ లైఫ్ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ విధానాల్లో ఎలాంటి దుష్ప్రభావాలూ లేవని, అందరూ నేచురోపతి పద్ధతులను ఆచరించాలని సూచించారు.

ఆహారమే ఔషధం, ప్రకృతిద్వారానే వైద్యం సాధ్యమవుతుందని రామకృష్ణ వివరించారు. పూర్వంలో ఇంటి పెద్దలు అనుసరించిన సహజ పద్ధతులు ౹ ఆముదం సేవించడం, మట్టి పట్టీలు వేయడం, తడి బట్ట పెట్టడం, ఆవిరి పట్టడం, ఉపవాసం చేయడం వంటి ప్రకృతి వైద్య పద్ధతుల ద్వారానే ఆరోగ్య సమస్యలను అధిగమించేవారని గుర్తుచేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆరా ఫౌండేషన్ యోగ సభ్యులు తమ యోగ మరియు నేచురోపతి అనుభవాలను పంచుకున్నారు.

ఈ కార్యక్రమంలో రామాంజనేయులు, రేణుక, నున్న నాగేశ్వరరావు, మహాలక్ష్మి, మల్లికార్జునరావు, సౌమ్య, కల్యాణ్ కుమార్, వెంకట్, అపర్ణ ప్రసాద్, గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## నేడు పీఎం-కిసాన్ 21వ విడత అర్హులైన రైతులకు విడుదల.

- నేరుగా డీబీటీ ద్వారా అర్హులైన రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 18.**
గౌరవనీయ ప్రధాన మంత్రి గారు 2025 ఆగస్టు - 2025 నవంబర్ మాసాలకు సంబంధించిన పీఎం-కిసాన్ 21వ విడతను 2025 నవంబర్ 19వ తేదీన అర్హులైన రైతులకు విడుదల చేయుతున్నారు. సుమారు రూ. 18,000 కోట్లు నేరుగా డీబీటీ ద్వారా 9 కోట్లకు పైగా అర్హులైన రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయబడతాయి.

పీఎం-కిసాన్ భారత ప్రభుత్వం 2019 ఫిబ్రవరిలో గౌరవనీయ ప్రధాన మంత్రి ప్రారంభించిన ఫ్లాగ్‌షిప్ పథకం. ఈ పథకం కింద అర్హులైన రైతులకు సంవత్సరానికి రూ. 6,000/- ఆర్థిక సహాయం అందించబడుతుంది. ఇప్పటివరకు సుమారు రూ. 3.19 లక్షల కోట్లు అర్హులైన రైతుల బ్యాంక్ ఖాతాల్లో నేరుగా జమ చేయబడ్డాయి.

కేవీకే, వెంకటరామన్నగూడెం మరియు డాక్టర్ వైఎస్సార్ హార్టికల్చరల్ యూనివర్సిటీ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నవంబర్ 19వ తేదీన మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు కేవీకే, వెంకటరామన్నగూడెం లో నిర్వహిస్తున్నాము అని బి. గోవిందా రాజులూ, విస్తరణ సంచాలకులు తెలిపారు. ప్రజా ప్రతినిఫులు, రైతులు, నాయకులు, రైతు సంఘాలు పాల్గొనవలిసింది గా కోరారు

ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ సిబ్బందితో కలిపి సుమారు 500 నుండి 600 మంది రైతులు పాల్గొననున్నారు.

గౌరవ ప్రధాన మంత్రి వెబ్‌కాస్ట్ ప్రారంభానికి ముందు, రైతులకు వివిధ పంటలపై ఆధునిక సాంకేతికతలు, పద్ధతులు, సహజ వ్యవసాయం, సమగ్ర పోషక యాజమాన్యం, కలుపు నివారణ, పాడి పశువులు,చేపలు, రొయ్యల పెంపకం వంటి అంశాలపై అవగాహన కల్పించబడుతుంది. కేవీక్ ఉద్యన ప్రదర్శన లో మునగ ( 20/- ), కరివేపాకు మొక్కలు మొక్కలు( 10/-), ఉప ఉత్పత్తులు అమ్మబడును అని కేవీక్ హెడ్ విజయలక్ష్మి తెలిపారు. గోదావరి జిల్లాల రైతులు, ఏలూరు జిల్లా రైతులు పెద్ద సంఖయాలో పాలుగోనలని కోరారు.

ఈ ముఖ్యమైన కార్యక్రమంలో పాల్గొని, వివరాలను తెలుసుకొని రైతులు లబ్ధి పొందగలరని, విస్తరణ కార్యకర్తలు పాల్గొని సమాచారాన్ని రైతులకు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## యాంటీబయాటిక్ వాడకాన్ని తగ్గించాలి ర్యాలీని ప్రారంభిస్తున్న అతిథులు



**సీతానగరం, పెన్ పవర్, నవంబర్ 18:**రోగులకు యాంటీబయాటిక్‌ల వాడకాన్ని తగ్గించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఏవీకే చైతన్య సూచించారు. ప్రపంచ ఔషధ నిరోధక అవగాహన వారోత్సవాల్లో భాగంగా మంగళవారం డాక్టర్ యేసు రాణి ఆధ్వర్యంలో మండలంలోని అవగాహన ర్యాలీ నిర్వహిం చారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించడంతో పాటు వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఔషధ నిరోధకతకు అనవసరంగా మందులు వాడడం, అవసరమైనంత మోతాదులో మందులు వాడకపోవడం ప్రధానమైన కారణాలన్నారు. సాక్ష్యం ఆధారితంగా మందు (ఎవిడెన్స్ బేస్డ్ మెడిసిన్)ను తీసుకుంటే డ్రగ్ రెసిస్టెన్స్‌ను నిరోధించవచ్చన్నారు.

మాట్లాడుతూ యాంటీ మైక్రోబియల్స్ ఎక్కువగా వాడటం వల్ల మన శరీరంలో ఉండే మంచి బ్యాక్టీరియా చనిపోతుందన్నారు. తద్వారా జీర్ణకోశ, చిన్నప్రేగు, పెద్దప్రేగు సమస్యలు ఉత్పన్నమవుతాయని, సొంత వైద్యం ప్రమాదకరమని, డాక్టర్ సలహా మేరకు మాత్రమే మందులను వాడాలన్నారు. ప్రతి వ్యక్తి పరిశుభ్రత పరిసరాల పోషకాహార వినియోగం పై శ్రద్ధ పెట్టాలని అన్నారు . ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఓ వైయస్ రాయుడు, సూపర్వైజర్ కే. సుధాకర్, ఎమ్ ఎల్ హెచ్ లు ఎన్ ఎమ్ లు ఆశా వర్కర్లు తదితర పాల్గొన్నారు.

# గో ఆధారిత సేద్యంతోనే ఆరోగ్యకర ఆహారం

## సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తాం - కొత్తపేట ఎమ్మెల్యే సత్యానందరావు





**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్ 18:** ఆరోగ్యకరమైన ఆహారంతోనే ప్రజలకు ఆరోగ్యకరమైన జీవితం సాధ్యమవుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. ఆత్రేయపురం మండలం అంకంపాలెంలో గ్రామ వికాస్ ఆంధ్రప్రదేశ్, వ్యవసాయ శాఖ, ప్రకృతి రైతు కుదప కృష్ణమూర్తి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సదస్సులో ఆయన పాల్గొన్నారు.సదస్సుకు ముందు రైతులు ఏర్పాటు చేసిన గో ఆధారిత ఉత్పత్తుల స్టాళ్లను ఎమ్మెల్యే పరిశీలించారు. గో మూత్రం, ఆవుపేడ, గోమయం ఆధారంగా పంటలు పండిస్తున్న విధానాన్ని రైతులు వివరించారు. రాబడి బాగానే వస్తోందని రైతులు చెప్పగా సత్యానందరావు సంతృప్తి వ్యక్తం చేశారు.సదస్సులో మాట్లాడుతూ ఎమ్మెల్యే కీలక వ్యాఖ్యలు:ప్రస్తుతం దేశంలో ఆహార ధాన్యం కొరత లేకపోయినా రసాయన ఎరువుల అధిక వినియోగం కారణంగా ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. ముఖ్యంగా పురుగుమందులు, రసాయన ఎరువుల వాడకంతో క్యాన్సర్ ముప్పు పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.

మంచి ఆహారం రైతుల చేతుల్లోనే తయారవుతుందని, అందుకు సేంద్రీయ వ్యవసాయం తప్పనిసరిగా మారిందని అన్నారు.

సేంద్రీయ వ్యవసాయ ప్రోత్సాహానికి ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గో ఆధారిత ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేకంగా ఆర్గానిక్ ప్రొడక్ట్ సర్టిఫికేషన్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిందని తెలిపారు.రైతుల పంటల నష్టాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటలపై దృష్టిసారించాలని సూచించారు. కొందరు రైతులు కోకో, పామాయిల్, ఉద్యాన పంటల వైపు అడుగులు వేస్తున్నారని చెప్పారు. ఏ పంట పండించినా ప్రకృతి పద్ధతుల్లో సాగు చేస్తేనే ఆరోగ్యం, ఆదాయం రెండూ లభిస్తాయని అభిప్రాయపడ్డారు.నాలుగు మండలాల్లో ప్రకృతి వ్యవసాయ అవగాహన సమావేశాలు నిర్వహించేలా కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కుదప కృష్ణమూర్తిని నియోజకవర్గ కమిటీ చైర్మన్‌గా ప్రకటించారు. రావులపాలెం, కొత్తపేటల్లో గో ఆధారిత ఉత్పత్తుల విక్రయ దుకాణాలు ప్రారంభించేందుకు కృషి చేస్తామని అన్నారు.కార్యక్రమంలో శాసనమండలి మాజీ డిప్యూట్ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, స్టేట్ ఆర్గానిక్ ప్రొడక్ట్ సర్టిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ శావల దేవదత్తు, వాడపల్లి దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు, సీడీపి వైస్ చైర్మన్ కరుటూరి నరసింహారావు, వ్యవసాయాధికారి బోసుబాబు, రైతు నేతలు పాల్గొన్నారు.



# నేడు అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ సొమ్ములు విడుదల



**గోకవరం, పెన్ పవర్, నవంబరు 18 :** అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ రెండవ విడత సొమ్ములను బుధవారం జగ్గంపేట నియోజకవర్గంలోని గండేపల్లి మండలం మురారి గ్రామంలో నిర్వహించనున్న కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ విడుదల చేయనున్నట్లు ఏఓ రాజేశ్వరి తెలిపారు.మండలానికి సంబంధించి 4 కోట్ల 94 లక్షల 95 వేల రూపాయలు విడుదల కానుండగా 7705 మంది రైతులు లబ్ది పొందనున్నారని ఏఓ తెలిపారు.

# సుందరపల్లి గ్రామంలో సోమేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి వల్లూరి కుటుంబం 2 లక్షలు విరాళం.



**కె గంగవరం పెన్ పవర్ నవంబర్ 18:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కె గంగవరం మండలం సుందరపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న శ్రీ ఉమా సమేత సోమేశ్వరస్వామి ఆలయం అభివృద్ధి కోసం రామచంద్రపురం నివాసి వల్లూరి సత్యనారాయణ జ్ఞాపకార్థం ఆయన భార్య సత్యవతి సంతానం అయిన కుమారులు శ్రీరామ్ కుమార్, లక్ష్మణ్ శేష కుమార్ మరియు కుమార్తె శ్రీదేవిలు విశేషమైన విరాళాన్ని అందించారు.

ఆలయ వరండా ద్వారపాలకుల నిర్మాణ నిమిత్తం కుటుంబ సభ్యులు కలసి 2,00,116/- రూపాయలను భక్తిశ్రద్ధలతో ఆలయ కమిటీకి అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వల్లూరి కుటుంబం చేసిన ఈ ఉదార దానాన్ని ప్రశంసిస్తూ, ఆలయ నిర్మాణ పనులకు ఇది ఎంతో తోడ్పడనుందని తెలిపారు. గ్రామ పెద్దలు, భక్తులు కూడా ఈ సేవా భావాన్ని అభినందించారు.

# వాడపల్లి ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించిన ఆర్డీవో శ్రీకర్, డిప్యూటీ కమిషనర్ చక్రధరరావు





**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్ 18:** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను కొత్తపేట ఆర్డీవో పి. శ్రీకర్, ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు మంగళవారం ప్రత్యక్షంగా పరిశీలించారు.

వకుళమాత అన్నదాన భవనం నిర్మాణం, కోనేరు అభివృద్ధి, క్యూ లైన్ల ఏర్పాటు వంటి పనుల పురోగతిని అధికారులు సమీక్షించారు. అదేవిధంగా ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రతిపాదించిన ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి స్థల పరిశీలన కూడా చేపట్టారు.

తదనంతరం జరుగుతున్న పనుల గురించి సంబంధిత శాఖా అధికారులతో ఆర్డీవో ఆరా తీశారు. పనులను వేగంగా, నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు.కార్యక్రమంలో ఎంపీడీవో రామన్, ఎంఆర్ఓ రాజేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది, ఆలయ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సంధిపూడికి చెందిన డాక్టర్ శ్రీరామకృష్ణకు ఫార్మాసూటికల్ రీసెర్చ్ అవార్డ్.





**ఆలమూరు,పెన్ పవర్, నవంబర్18:** కృషి ఉంటే ఏదైనా సాధించవచ్చు అంటూ దానిని ఎందరో నిజం చేస్తూ నిరూపిస్తు ఉంటారు. ఆ కోవలోనే నిలిచిన మండలంలోని సంధిపూడికి చెందిన కీర్తిశేషులు సూరపురెడ్డి సోమరాజు కుమారుడు డాక్టర్ సూరపురెడ్డి శ్రీరామకృష్ణ గుంటూరు కోనేరు లక్ష్మయ్య డీమ్డ్ యూనివర్సిటీలో 2025 ఏడాదికి గాను ఎక్సలెన్స్ ఇన్ రీసెర్చ్ నందు ఉన్నత పథకాన్ని అందుకుని ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ కోనేరు లక్ష్మయ్య యూనివర్సిటీలో పూర్వ విద్యార్థినన్నారు.ప్రస్తుతం హైదరాబాదులో డైసెల్ కైరెల్ టెక్నాలజీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ లో డైరెక్టర్ గా పని చేస్తున్నట్లు తెలిపారు. కేఎల్ యూనివర్సిటీలో ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ అండ్ అనలిటికల్, రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ నందు అంకిత భావంతో పరిశోధన చేసినట్లు తెలిపారు. అందులో ఉన్నత ప్రతిభ కనబరిచినందుకు ఈ అవార్డు దక్కినట్లు తెలిపారు. ఇవి 2025 నంబరు 15న యూనివర్సిటీలో జరిగిన అల్యూమ్నీ అవార్డ్స్ మహోత్సవంలో పొందానన్నారు. ఈ అవార్డు ద్వారా మరింతగా సేవలు కొనసాగిస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పథకాన్ని పొందేటప్పుడు యూనివర్సిటీ సభ్యులు ఆకాంక్షించినట్లు తెలిపారు.అవార్డు రావడానికి సహకరించిన యూనివర్సిటీ సభ్యులకు, మెంటార్స్, సాహచరులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఇటువంటి అవార్డులే మన ప్రతిభ పాఠవాళ్లకు గుర్తింపుగా ఆయన పేర్కొన్నారు. ఫార్మాస్యూటికల్ శాస్త్రాలలో ప్రభావవంతమైన పరిశోధనలను ముందుకు తీసుకెళ్లడం, అనలిటికల్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ నందు నూతన ఆవిష్కరణలకు బాధ్యత వహించడంలో ఈ పతకం నా కట్టుబాటును మరింత బలపరుస్తోందన్నారు. ఈ సందర్భంగా శ్రీరామకృష్ణతో చదువుకున్న పూర్వపు విద్యార్థులు యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు స్థానిక కొత్తూర్ ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.వి.వి.రమణ, పినపల్ల సర్పంచ్ సంగీత సుభాష్, తదితరులు అభినందనలు తెలియజేశారు.

# జనార్ధనస్వామి ఆలయానికి జనరేటర్ సమర్పణ




**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 18:** నారద మహర్షి ప్రతిష్టిత ఆలమూరు శ్రీదేవి, భూదేవి సమేత జనార్ధన స్వామి వారి ఆలయానికి రూ.15వేల విలువైన 1000 వోల్ట్ జనరేటర్ ను ఆలమూరు వాస్తవ్యులు కామవరపు సత్య సుబ్రమణ్య శర్మ(టైపింగ్ శర్మ), కాశీ అన్నపూర్ణ దంపతులు అందజేశారు.మంగళవారం ఆలయానికి విచ్చేసి వారు జనరేటర్ ను ఆలయ చైర్మన్ భైరిశెట్టి రాంబాబు, అర్చకులు ఖండవల్లి ప్రభాకరాచార్యులు, అంగర భగవానాచార్యులకు అందజేశారు. దాతలను పలువురు అభినందించారు.

# ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాల మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా గ్రంధి సత్యనారాయణ ఏకగ్రీవ ఎన్నిక



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 18:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాల మేనేజ్మెంట్ అసోసియేషన్ (%ూ్రూాజఎఎజు మీుఋఞ్తవవఎవత్ ాూంంశీఎఋఖ్అశీఅ%) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తాడేపల్లిగూడెం వాసవి ఇంజనీరింగ్ కళాశాలల అధ్యక్షులు గ్రంధి సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విజయవాడలో జరిగిన అసోసియేషన్ సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది.

అసోసియేషన్ వెల్లడించిన వివరాల ప్రకారం, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యాల ఏకగ్రీవ నిర్ణయంతో గ్రంధి సత్యనారాయణకు బాధ్యతలు అప్పగించారు. వివాదరహితుడిగా, సేవా తత్పరుడిగా, ఆర్యవైశ్య రాష్ట్ర ప్రముఖుల్లో ఒకరిగా గ్రంధి సత్యనారాయణకు ఉన్న ప్రత్యేక గుర్తింపు ఈ ఎన్నికకు దోహదపడింది. గ్రంధి సత్యనారాయణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికవడం పట్ల ఉమ్మడి గోదావరి జిల్లా పరిధిలో ఉన్న ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యాలు హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

# ఢిల్లీలో దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన





కొత్తపేట నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున తరలివెళ్లిన ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు

**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్18:**సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయ్పై జరిగిన అమానవీయ దాడిని తీవ్రంగా ఖండిస్తూ, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు తో ఢిల్లీలో జరిగిన దళితుల ఆత్మగౌరవ ప్రదర్శనలో భారీ సంఖ్యలో దళిత సంఘాలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంలో కొత్తపేట నియోజకవర్గం నుండి ఛలో ఢిల్లీ కార్యక్రమానికి స్పందించిన ఎమ్మార్పీఎస్ %-% ఎం.ఎస్.పి నాయకులు, కార్యకర్తలు ప్రత్యేకంగా తరలివెళ్లారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మర రాఘవ మాదిగ, డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గ నాయకత్వంలో నాలుగు మండలాల నుంచి డజన్ల కొద్దీ కార్యకర్తలు జంతర్ మంతర్ చేరుకున్నారు. జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన సభలో పాల్గొన్న కొత్తపేట నియోజకవర్గ నాయకులు, సుప్రీంకోర్టు న్యాయమూర్తిపై దాడి ఘటనను తీవ్రంగా ఖండిస్తూ, దళితులపై జరుగుతున్న అన్యాయాలు, దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు.
దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి వేలాదిగా తరలివచ్చిన ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, దళిత బంధువుల నినాదాలతో జంతర్ మంతర్ ప్రాంగణం మారుమోగింది.

## ఎమ్మెల్యేలను కలిసిన గడ్డ మణుగు





**జీలుగుమిల్లి ,పెన్ పవర్, నవంబర్ 18 :** టిడిపి ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, నక్క ఆనందబాబు లను అమరావతి సచివాలయం వద్ద మంగళవారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఇరువురితో కూటమి ప్రభుత్వం చేసే పలు అభివృద్ధి కార్యక్రమాలపై వారితో చర్చించినట్లు తెలిపారు. అదేవిధంగా పోలవరం నియోజకవర్గం కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి నీ వివరించినట్లు రవికుమార్ తెలిపారు.

## మాజీ సర్పంచ్ పుల్లం రాజు వర్మను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే బండారు

నియోజకవర్గ పర్యటనలో బిజీగా.. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్న ప్రజాప్రతినిధి





**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్ 18:**కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మంగళవారం విస్తృత పర్యటనలో భాగంగా ర్యాలి, అంకంపాలెం గ్రామాల్లో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ర్యాలి గ్రామ మాజీ సర్పంచ్, టిడిపి సీనియర్ నాయకుడు పేర్చర్ల పుల్లం రాజు వర్మను ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిసి, ఆయనతో వివరంగా మసలుకున్నారు. గ్రామానికి వెళ్లిన వెంటనే స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేను ఆహ్వానించారు. వారి కుటుంబాల బాగోగులు, గ్రామ ప్రజల సమస్యలు, అభివృద్ధి పనులు, రోడ్లు, నీరు, విద్యుత్ వంటి అంశాలపై బండారు సత్యానందరావు చర్చించారు. గ్రామంలోని పనులు, భవిష్యత్‌లో చేపట్టవలసిన అభివృద్ధి చర్యలపై కార్యకర్తలతో కలిసి సమీక్షించారు. గ్రామంలోని వివిధ ప్రాంతాలను ఎమ్మెల్యే సందర్శించిన సమయంలో పుల్లం రాజు వర్మ ఆయనతోపాటు నడుచుకుంటూ స్థానిక సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్న సమారాధనలో పాల్గొన్న కంబాల శ్రీనివాసరావు



**గోకవరం , పెన్ పవర్,నవంబర్ 18:** గోకవరం గ్రామ శివారులో ఉన్న శ్రీ పార్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి అలయం వద్ద మంగళవారం నిర్వహించిన భారీ అన్న సమారాధన కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. తొలుత ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని, ఉసిరి చెట్టు వద్ద పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, సేవకులు కంబాల శ్రీనివాసరావుని ఘనంగా సత్కరించారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆలయం వద్ద కోనేరు నిర్మాణానికి ఇటీవలే 5 లక్షలు రూపాయలు కమిటీ సభ్యులకు విరాళం ఇవ్వడం జరిగిందన్నారు. ఆలయ అభివృద్ధికి సహాయ, సహకారాలు అందిస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, కూటమి నాయకులు, బత్తుల నానాజీ, దాసరి ధర్మరాజు, పెద్దాడ వెంకన్న దొర, నాగ రమేష్, అంజలి, పదిలం మురళి దేశాల నరేష్, తాటికొండ సురేష్, అంబటి శ్రీను, కొలుసు రాంబాబు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ నిరసిస్తూ 21,22,23 వార్డులలో రచ్చబండ



**రాజమహేంద్రవరం,పెన్ పవర్ నవంబరు 18:** మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ఆధ్వర్యంలో మంగళవారం వైయస్సార్ సీపీ కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. బాబు షూరిటి మోసాలపై 21,22,23 వ వార్డులకు సంబంధించి స్థానిక గోదావరి బండ్ , వంకాయల వారి వీధి దిగువున ఏర్పాటు చేసారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ ను అడ్డుకోడానికి జగనన్న పిలుపు మేరకు ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి, కోటి సంతకాల సేకరణ చేస్తున్నామని తెలిపారు. ఇంచార్జీలు చవ్వకుల సుబ్రహ్మణ్యం, దుర్వాసుల సత్యనారాయణ, కొంచాడ ఈశ్వర్ లు కలసి ఏర్పాటు చేశారని అభినందించారు. తన మీద, తన అనుచరులు 26 మంది మీద కేసులు పెట్టడం జరిగిందని ,బెదిరేది లేదనన్నారు ఇప్పటికీ 10 కేసులు పెట్టారని, ఇంకో 100 పెట్టదని భయపడేది లేదన్నారు. . కమిషన్లు తీసుకున్నానని తనన్ను అజ్ఞాతవ్యక్తులతో ఆరోపణలు చేయడం కాదని , ధైర్యం ఉంటే నిరూపించాలని అయితే నీచ రాజకీయం చేయడం ఈవీఎం ఎమ్మెల్యేలకు అలవాటని ఎద్దేవా చేశారు. తన ఆస్తులను అమ్ముకుని రాజకీయం లో ఉన్నా నని ప్రజల కోసం పోరాడతానని భరత్ అన్నారు. ఈ కార్యక్రమంలో వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి సిటీ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## వైభవంగా భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత వర్ష జన్మదిన వేడుకలు ప్రారంభం





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 18:**స్థానిక డి.ఎస్. చెరువు వద్ద గల శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి శత వర్ష జన్మదిన వేడుకలు సోమవారం గొప్పఆనందోత్సాహాలతో ప్రారంభమయ్యాయి. స్వామి వారి రథోత్సవంతో వేడుకలకు శ్రీకారం చుట్టగా, వాసవి ఇంజనీరింగ్ కళాశాలల చైర్మన్ గ్రంధి సత్యనారాయణ ఈ రథయాత్రను ప్రారంభించారు.
ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఈరోజు ప్రారంభమైన ఉత్సవాలు 23వ తేదీ వరకు కొనసాగుతాయని తెలిపారు. 23వ తేదీ స్వామి వారి జన్మదినోత్సవం సందర్భంగా జరగనున్న "మహా నారాయణ సేవ" కార్యక్రమాన్ని స్థానిక శాసన సభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ ప్రారంభించనున్నారు అని తెలిపారు.
కార్యక్రమంలో ఆకుల సవీన్ బాబా, ప్రవా శ్రీనివాస్, తోట తిరుపతి రాయుడు, మల్లిఖార్జునరావు, శోభనాద్రిరావు, ఆకుల వెంకటేశ్వరరావు, రాము, సూర్యచంద్రరావు, రుద్ర సాయి, గాదె శ్రీరామచంద్రమూర్తి, విష్ణుమూర్తి, తోలేటి శ్రీనివాస్, విశృద్, సూరజ్, రామకృష్ణ, సతీష్, వివేకానంద, జానకిరామయ్య, వెజ్జుప్రసాద్, పాలూరి సాయి, త్రినాధరావు, తోట రాధికా రాణి, కొండ లక్ష్మీ, వెంకట రమణ, శ్రీలక్ష్మీతో పాటు పెద్ద ఎత్తున సాయి భక్తులు, శ్రీ సత్యసాయి విద్యాలయం బాల, బాలికలు పాల్గొన్నారు. సాయంత్రం సంగీత విభావరి అనంతరం సత్యసాయి విద్యాలయం విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా, స్వామి వారి హారతితో మొదటి రోజు కార్యక్రమాలు ఘనంగా ముగిశాయి.

## 18 వ డివిజన్ లో రచ్చబండ లో మాజీ హెూమ్ మంత్రి తానేటి వనిత



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 18**
రాజమండ్రి రూరల్ నియోజవర్గం స్థానిక 18 వ డివిజన్ ఆల్కాట్ గార్డెన్స్ ఇంచార్జ్ అంగాడ సత్యప్రియ ఆధ్వర్యంలో రచ్చబండ , కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా తూర్పుగోదావరి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ , మాజీ హెూం మంత్రి శ్రీమతి తానేటి వనిత హాజరయ్యారు. ఈ సందర్భంగా వనితమ్మ మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు పోలీసు వ్యవస్థను తమ చేతుల్లో పెట్టుకుని రాష్టాన్ని అస్తవ్యస్తంగా మార్చి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పైన నాయకుల పైన ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. మాజీ మంత్రి వేణు మాట్లాడుతూ, రాష్ట్రము అన్ని విధాలా దివాలా తీసిందని కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్రానికి కొత్తగా జరిగిన మేలు ఏమీ లేదన్నారు. రాష్ట్రంలో నేత కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.

## హార్ట్ పేషెంట్ కు హెల్పింగ్ యూత్ సభ్యులు ఆర్థిక సహాయం.



**ఏలేశ్వరం, పెన్ పవర్, నవంబర్ 18:** స్థానిక దిబ్బలపాలెం కు చెందిన పంతం సత్యనారాయణ అనే వృద్ధునికి హెల్పింగ్ యూత్ సభ్యులు మంగళవారం ఆర్థిక సహాయం మంగళవారం అందించారు. ఈ సందర్భంగా హెల్పింగ్ యూత్ సభ్యులు మద్దుల స్వరూప్,ఎస్ కే అలీషా మీడియాతో మాట్లాడుతూ పంతం సత్యనారాయణ, ఆయన తల్లి చాలా కాలం నుంచి అనారోగ్యానికి గురై చాలా దీన స్థితిలో ఉండడం తెలుసుకుని, హెల్పింగ్ యూత్ ద్వారా బియ్యం, కూరగాయలు,పండ్లు,1000 రూపాయల నగదు అందజేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం పింఛను గాని,రేషన్ గాని రావడం లేదని, దాతలు ఎవరైనా ఉంటే ముందుకు వచ్చి సత్యనారాయణకు ఆర్థిక సహాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ యూత్ సభ్యులు రామ్ లాల్, ఎస్కే అలీ,మద్దుల స్వరూప్,పర్వత శివ,ఎస్కే అలీషా లు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సభ్యుల కార్తిక వన సమారాధన..





**కోరుకొండ, పెన్ పవర్, నవంబర్ 18:** కోరుకొండ మండలం ఆర్యవైశ్య సభ్యుల కార్తిక వన సమారాధన ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం స్థానిక కోరుకొండ లక్ష్మీనరసింహస్వామి గుడి వెనక ఉన్న తోటలో ఆర్యవైశ్య సభ్యులు ఉసిరి చెట్టు దగ్గర ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆటపాటలతో ఆర్యవైశ్య సభ్యులు ఉత్సాహంగా కార్తీక వన సమారాధన జరుపుకున్నారు. నూతనంగా ఎన్నుకున్న సభ్యులను ఆర్యవైశ్యుల అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల అధ్యక్షులు ఓలేటి సూర్యనారాయణ, కటకం చలం, స్వామి శ్రీను, గ్రంధి కాశీ విశ్వనాథం, బొండాడ చందు, తదితరులు పాల్గొన్నారు.

## కొవ్వూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ తొలి సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముప్పిడి



**కొవ్వూరు, పెన్ పవర్, నవంబర్ 18:**కొవ్వూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ తొలి సర్వసభ్య సమావేశం సోమవారం కమిటీ చైర్మన్ నాదెండ్ల శ్రీరామ్ చౌదరి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైఎస్ఆర్సీపీ పాలనలో వ్యవసాయ మార్కెట్ కమిటీలకు వచ్చే ఆదాయాన్ని ఇతర ఖాతాలకు మళ్ళించి మార్కెట్ కమిటీలను నిర్వీర్యం చేశారని అన్నారు. 2014-19 కాలంలో టీడీపీ అధికారంలో ఉండగా మార్కెట్ కమిటీ బలోపేతానికి అనేక చర్యలు తీసుకున్నారని అన్నారు. సింగిల్ విండో విధానంలో మార్కెట్ కమిటీలు, సొసైటీలు ద్వారా రైతులకు ఎరువులు, విత్తనాలు సరఫరా చేయడం, రైతులే నేరుగా తమ పంటను అమ్ముకునేలా రైతు బజార్లు ఏర్పాటు చేయడం, పంటపొలాలకు వెళ్ళే పుంత రోడ్లు అభివృద్ధి చేయడం వంటివి చేశామన్నారు. ప్రస్తుతం మార్కెట్ కమిటీలు బలోపేతానికి అందరం కలిసి కట్టుగా కృషి చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం రైతుల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్ మాట్లాడుతూ కొవ్వూరు మండలం కాపవరం వద్ద ఉన్న మార్కెట్ యార్డ్ అభివృద్ధి, మార్కెట్ కమిటీ కార్యాలయం, ప్రహరీ నిర్మాణానికి అవసరమైన 3.42 కోట్ల రూపాయల అంచనాలను ప్రభుత్వానికి అందించామన్నారు. ప్రభుత్వం సవరించిన అంచనాల ప్రకారం 2.42 కోట్ల రూపాయలు శాఖాపరమైన అనుమతుల కోసం పంపడం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్పర్సన్ భావన రత్నకుమారి, ఏఎంసీ వైస్ చైర్మన్ రేఖపల్లి మంగామణి, కమిటీ సభ్యులు, అగ్రికల్చర్ ఏడి శ్రీనివాస్, మార్కెట్ యార్డ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందించిన ఎంఈఓ బాబురావు



**కూనవరం,పెన్ పవర్,నవంబర్ 18.**మండలంలోని చినార్కూరు పంచాయతీ పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల జిన్నెలగూడెం విద్యార్థులకు చిచ్చడి బాబురావు,సీత దంపతుల ద్వితీయ కుమారుడు చిచ్చడి వికాస్ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థినీ,విద్యార్థులకు నోట్ పుస్తకాలు,పెన్నులు,పెన్సిల్, రబ్బర్లు,కాఫీ రైటింగ్ పుస్తకాలు అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువు ప్రతి మనిషి జీవన మార్గానికి రహదారని,అన్ని దానముల కన్నా విద్యా దానం గొప్పదని,ప్రతి ఒక్కరికి చదువు కోనే హాక్కు ఉందని,చదువును అభ్యసించి మీ బంగారు భవిష్యత్తు కి మార్గం సుగమం చేసుకోవాలని అన్నారు.చదువు విద్యార్థులను ఆధ్యాత్మికంగా,వ్యక్తిగతంగా మరియు శారీరకంగా దృఢ పరుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి కన్నారావు,ఉపాధ్యాయినీ పి కుమారి,రాంబాబు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు.





**ఏలేశ్వరం, పెన్ పవర్, నవంబర్ 18:** స్థానిక జిల్లా శాఖా గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు గ్రంథాలయ పాలకుడు కవికొండల సత్యనారాయణ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు,శ్రీ సత్యనారాయణ స్కూల్ విద్యార్థులు, ఆగ్జీలియం స్కూల్ విద్యార్థులు, 60 మంది విద్యార్థినీ విద్యార్థులు వ్యాసరచన పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులు శిడగం సత్యనారాయణ, గురుకుల పాఠశాల లైబ్రేరియన్ మజ్జి శ్యామల,శ్రీ సత్యనారాయణ స్కూల్ ఉపాధ్యాయుడు నరేష్,భవాని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రపురంలో ఘనంగా యూనిటీ మార్చ్

**జెండా ఊపి వాక్ ఫర్ యూనిటీ ప్రారంభించిన కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం**






**రామచంద్రపురం, పెన్ పవర్, నవంబర్ 18:**దేశ సమైక్యత, యువతలో ఐక్యత భావం పెంపొందించాలనే లక్ష్యంతో రామచంద్రపురంలో యూనిటీ మార్చ్ ఘనంగా నిర్వహించారు. స్థానిక మోడరన్ విద్యాసంస్థల నుండి ప్రారంభమైన ఈ మార్చ్ మెయిన్ రోడ్డుపై భారీగా సంబరాల మధ్య కొనసాగింది.కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం జెండా ఊపి యూనిటీ మార్చ్‌కు శ్రీకారం చుట్టగా, జనసేన ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే అయ్యాజీ వేమా, బీజేపీ అనకాపల్లి జిల్లా ఇంచార్జ్ కర్రి చిట్టిబాబు, మోడరన్ విద్యాసంస్థల అధినేత జి.వి.రావు, కూటమి పార్టీ నేతలు, యువత, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూసర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాల్లో భాగంగా దేశవ్యాప్తంగా 'వాక్ ఫర్ యూనిటీ' నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉక్కు మనిషిగా పేరొందిన సర్దార్ పటేల్ సేవలు భారత ఐక్యతకు పునాది వేసాయని, యువత ఆయన జీవితం, విలువలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమ ప్రారంభానికి ముందు సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశాన్ని అఖండభారతంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ ఐక్యతతో ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో రామచంద్రపురం రూరల్ టిడిపి అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, కవల నానాజీ, కంచుమర్తి బాబురావు, దిగుమర్తి వీరబాబు, కొట్టివాడ హరిబాబు, అడబాల సత్యనారాయణ, సలాది శేఖర్, గాడాల కళ్యాణ్, సర్పంచ్ నాగిరెడ్డి సతీష్, రాఘవేంద్రరావు, ఆకేటి శ్రీకృష్ణ, బుల్లబ్బులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలసుబ్రమణ్య స్వామి కి ప్రత్యేక పూజలు.



**కె గంగవరం పెన్ పవర్ నవంబర్ 18:**కె గంగవరం మండలం తామరపల్లి గ్రామంలో స్వయంభుగా వేయించేసి ఉన్న శ్రీ బాల సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. పురోహితులు సోమేశ్వర శర్మ,కుమారుడు జగదీశ్ ఆధ్వర్యంలో శ్రీ బాలసుబ్రమణ్య స్వామి వారికి ఉదయ 5 గంటల నుండి 11 గంటల వరకు ప్రత్యేక పూజలు, పంచామృత అభిషేకాలు, లక్ష్మీ గణపతిహెూమం,రుద్రహెూమం ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామివారి పువ్వులతో ప్రత్యేక అలంకరణ చేశారు.భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## నేడు రైతుల ఖాతాల్లోకి అన్నదాత సుఖీభవ




- పి ఎం కిసాన్ నిధుల జమ
- జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 18** రైతుల ఖాతాల్లోకి ఈ ఏడాది అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా అధికారులు విజయవంతంగా అమలు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సందర్భంగా వై. మేఘా స్వరూప్ మాట్లాడుతూ బుధవారం తూర్పు గోదావరి జిల్లాలో అర్హులైన 1,14,991 మంది రైతులకు మొత్తం రూ.7,699.90 లక్షల నిధులు జమ చేయనున్నట్లు తెలిపారు.

ఈ ఏడాది అన్నదాత సుఖీభవ%-%2వ విడత క్రింద రూ. 5,749.55 లక్షలు, పి ఎం కిసాన్ 21వ విడత క్రింద రూ.1,950.34 లక్షలు నేరుగా రైతుల ఖాతాల్లో జమ కానున్న నేపథ్యంలో ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని అధికారులకు సూచించారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో, ఆర్ ఎస్ కి కార్యాలయాల్లో ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించేందుకు వ్యవసాయ, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం పాటించాలని తెలియజేశారు. జిల్లా ఇంచార్జి మంత్రి నిమ్మల రామా నాయుడు, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తదితరులు గోపాలపురం నియోజక వర్గం దేవరపల్లి మండలం గౌరిపట్నం ఆర్ ఎస్ కే పరిధిలో జరిగే కార్యక్రమం లో పాల్గొనడం జరుగుతుందనీ జేసి వై మేఘా స్వరూప్ తెలిపారు.

గ్రీవెన్స్ కార్యక్రమం ద్వారా అందుతున్న ఫిర్యాదులను అత్యంత ప్రాధాన్యంతో తీసుకుని క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని, ఆదేశించారు.ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ పథకం కింద నూతన గృహాలు మంజూరు చేయడానికి అర్హులైన లబ్ధిదారులను ఎంపీడీవోలు సర్వే చేసి గుర్తించాలని సూచించారు.సర్వే, పంచాయతీరాజ్ శాఖలు సమన్వయంతో పనిచేసి స్వామిత్వ సర్వేలో పురోగతి సాధించాల్సిందిగా తెలిపారు.

ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలోని అన్ని సంక్షేమ వసతి గృహాలను సందర్శించి మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, విద్యార్థుల వ్యక్తిగత శుభ్రత, భోజనం నాణ్యత, వార్డెన్ల అందుబాటు, మొత్తం సంక్షేమాన్ని సమగ్రంగా పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.రోడ్లు%-%భవనాల అధికారులు సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలను సందర్శించి భవనాల ఫిట్నెస్‌పై నివేదిక ఇవ్వాలని తెలిపారు. ప్రతి నెల ఒక రోజు వసతి గృహాల పరిసరాల్లో పారిశుద్ధ్య డ్రైవ్‌లు నిర్వహించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో డి.ఆర్.వో టి. సీతారామమూర్తి, ఎస్‌డీసీ ఎస్. భాస్కర్ రెడ్డి, డీపీఓ వి. శాంతమణి, డీడీఓ పి. వీణా దేవి, ఏడి సర్వే బి. లక్ష్మీనారాయణ, సీపీఓ ఎల్. అప్పలకొండ తదితరులు పాల్గొన్నారు.

## మోటార్ సైకిల్ ఢీకొట్టిన ఆదిత్య యూనివర్సిటీ బస్సు - వ్యక్తి మృతి



**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 18:** మోటార్ సైకిల్ ను ఎదురుగా వస్తున్న ఆదిత్య యూనివర్సిటీ బస్సు ఢీకొట్టడంతో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జగ్గంపేట మండలం మామిడాడ గ్రామ శివారు ఇటుక బట్టి నిర్వహిస్తున్న మొదలువలస సాయి (27) మంగళవారం ఉదయం మోటార్ సైకిల్ పై అప్పన్నపాలెం వెళుతుండగా మామిడాడ గ్రామ శివారున చేపల చెరువు వద్దకు వచ్చేసరికి ఎదురుగా ఆదిత్య యూనివర్సిటీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా హారను కొట్టకుండా అతివేగంగా వచ్చి ఢీకొనడంతో సాయి అక్కడికక్కడే మృతి చెందాడు. దీనిపై సాయి చిన్నాన్న ఒడిసి సూరిబాబు ఫిర్యాదు మేరకు జగ్గంపేట హెడ్ కానిస్టేబుల్ బి.మాణిక్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పేదప్రజలకుఉచితంగా మందులుఅందజేత

**-వనవాసికల్యాణ్,ఆశ్రమం డాక్టర్,శ్రీనివాసరావు**
**-వనవాసిమండలకోఆర్డినేటర్,ఐ.వి.వి.ప్రసాద్,**



**వి.ఆర్.పురం పెన్.పవర్.నవంబర్.18:**వనవాసికల్యాణ్,ఆశ్రమం విశాఖపట్నంవారిచే మండలం లోని మ్మొద్దులగూడెంగ్రామంలోమంగళవారండాక్టర్,శ్రీనివాసరావు,వనవాసి,మండల,కో,ఆర్డినేటర్,ఐ.వి.వి.ప్రసాద్,ఆద్వర్యంలోవివిధఆరోగ్యసమస్యలపై సుమారు నూటయాబైమంది ప్రజలకు పరిక్షలునిర్వహించి,తగిన మందులుఉచితంగాఅందజేశారు.ఈసందర్భంగా డాక్టర్,శ్రీనివాసరావుమాట్లాడుతూ వనవాసికల్యాణ్,ఆశ్రమం ద్వారావిశాఖపట్నంవారిచే కీళ్లనొపులకు,కిడ్నీ,కళ్లకు సంబందించిన వివిధ ఆరోగ్యసమస్యలపై పేదమద్య తరగతి పేదప్రజలఉచితంగాఆపరేషన్,లు చేయబడునని, ఈఅవకాశాన్ని ప్రజలు సద్వినియోగంచేసుకోవాలని, కోరారు.అనంతరంవనవాసిమండల,కోఆర్డినేటర్,ఐ.వి.వి.ప్రసాద్,మాట్లాడుతూఆర్గానిక్,ఎరువులతోరైతులపండించిన పంటలనుమనం ఆహారంగా తీసుకునట్లయితే,ప్రతి ఒక్కరూఆరోగ్యంగాఉంటారని,అన్నారు.ప్రతిఒక్కరూ గోరువెచ్చనినీరుత్రాగాలని,గృహాలలోప్రతిఒక్కరూదోమ తెరలువాడాలని,వ్యక్తిగతపరిశుభ్రతనుపాటించాలి.ప్రతిఒక్కరూచుట్టుప్రక్కలఉన్న పరిఆవరణను కాపాడాలని, కోరారు.ఈ కార్యక్రమంలోసోడి మల్లయ్య,కుంజాకన్న య్య,ముల్లిరాజులు,బీమరాజు,శ్రీను,ప్రజలు తదితరులు పాల్గొన్నా రు.

## ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలి-సువర్ణ రాజు



**గోపాలపురం,పెన్ పవర్,నవంబర్ 18**:ఆర్యవైశ్య సోదరులు వ్యాపారాలతో పాటు అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలవాలని గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు పేర్కొన్నారు. మంగళవారం ద్వారకా తిరుమల హర్ష వనంలో ఏర్పాటు చేసిన ఆర్యవైశ్యుల వన సమారాధన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సువర్ణ రాజు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు చేయడంలో ఆర్యవైశ్యుల ముందు ఉంటారని, సామాజిక స్పృహ, సహాయం చేసే గుణం ఎక్కువగా ఉంటుందన్నారు. భగవంతునిపై భయభక్తులు కలిగి ఉండడంతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారని కొనియాడారు. సంస్కృతి సాంప్రదాయాలకు పుట్టినిల్లు అయిన భారతదేశంలో హిందువులు అన్ని ఆచారాలను కచ్చితంగా పాటిస్తారని, అందులో ఆర్యవైశ్యులు ముందు ఉంటారని అన్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య నాయకులు ఇమ్మడి రత్నాజీ, తదితరులు కలిసి సువర్ణ రాజుకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు తరగల్ల శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ అక్కిశెట్టి సుధాకర్ రావు, అద్దంకి సోమశేఖర్, కోట అంజిబాబు, ఆర్యవైశ్య నాయకులు ఇమ్మడి సదానంద శ్రీనివాసరావు, లతోపాటు నల్లజర్ల మండల జనసేన పార్టీ నాయకులు కొత్తపల్లి హరిబాబు, ఉన్నమట్ల సత్య కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పశువుల తొట్టెల నిర్మాణం వేగవంతం చేయాలి-సువర్ణ రాజు





**గోపాలపురం/ద్వారకాతిరుమల,పెన్ పవర్, నవంబర్ 18** :నియోజకవర్గంలోని ద్వారకాతిరుమల మండలం గుణ్ణం పల్లి గ్రామంలో ఊర చెరువు దగ్గర వినాయకుడి గుడి వద్ద 30 వేల రూపాయల తో నిర్మించనున్న పశువుల తొట్టెల స్థలాన్ని నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణరాజు నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల తొట్టెల నిర్మాణం విషయంలో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. పశువుల దాహార్తిని తీర్చడానికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు. వీటి నిర్మాణం పూర్తయితే వేసవిలో ఎన్నో పశువులు దాహార్తిని ఇవి తీరుస్తాయి అన్నారు. కూటమి ప్రభుత్వం వీటిని నిర్మాణాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. ఆయన వెంట సొసైటీ అధ్యక్షులు సుధాకర్ రావు, జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిలుకూరి ఫణి, పార్టీ సీనియర్ నాయకులు తరగళ్ళ శ్రీనివాసరావు, కూరెళ్ళ నవీన్, నక్క వీరరాఘవులు, నల్లజర్ల మండల జనసేన పార్టీ నాయకులు ఉన్నమట్ల సత్య, పార్టీ కార్యదర్శి కొత్తపల్లి హరిబాబు, చీపురు గూడెం జనసేన పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు గుండా బత్తుల వరుణ్ కుమార్, గుడిసె పోసి వెంకటరత్నం తదితరులు ఉన్నారు.అనంతరం గ్రామంలో జనసేన పార్టీ కార్యకర్త గృహంలో జరిగిన వివాహ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు. అలాగే సొసైటీ అధ్యక్షులు సుధాకర్ రావు నూతన కారుని సువర్ణ రాజు ప్రారంభించారు.

## వృద్ధుల బాధ్యత పిల్లలదే జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ మురళీ గంగాధర్ రావు...






**అడ్డతీగల, పెన్ పవర్,నవంబర్18:** వృద్ధులైన తల్లి తండ్రులను చూడలిసిన భాద్యత పిల్లలేదే అని, అడ్డతీగల జ్యూడిషల్ పస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ మరియు మండల న్యాయ సేవాధికార సంస్థచైర్మన్

ఎం.మురళి గంగాధర రావు మంగళవారం కోర్ట్ ఆవరణలో జరిగిన న్యాయ అవగహన సదస్సులో మాట్లాడుతూ అన్నారు. తల్లి తండ్రుల యోగక్షేమాలు పట్టించుకోకుండా, వృద్ధాశ్రమంలో వదిలేసినట్లు అయితే ఆయా తల్లి తండ్రుల కు మెయింటెనెన్స్ కేసు వేసుకునే అవకాశం ఉందన్నారు . వయో వృద్ధుల హక్కులు , బాధ్యతల పై అవగహన కలిపించారు. ఈ సదస్సులో పనెల్ లాయర్స్ కే.ఎన్. వి రమణ , డి.శ్రీధర్,ఈ. గౌరీ శంకర్ , వై.శ్రీనివాసరా రావు, గంగాధర్ న్యాయవాదులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## క్లీన్ అండ్ గ్రీన్ పై సర్పంచులకు శిక్షణ తరగతులు...








**అడ్డతీగల, పెన్ పవర్, నవంబర్ 18:** అడ్డతీగల మండలం మండల పరిషత్ కార్యాలయం లో మండలంలో గల అన్ని గ్రామపంచాయతీ సర్పంచుల కు ఉప సర్పంచ్ ల తో,గ్రామకార్యదర్శిలు కు సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో ఒకటైన క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ లక్ష్యంపై జిల్లాస్థాయి ఎం.ఓ.టి లతో అడ్డతీగల ఎంపీడీవో కుమార్ శిక్షణా తరగతులునిర్వహించారు. ఈ శిక్షణ తరగతుల గురించి మండలంలో ఉన్న సర్పంచ్ లు మాట్లాడుతూ, వివిధ అంశాలపై అవగాహన పొందామని, ముఖ్యంగా పల్లెలను ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా మార్చడానికి ప్రభుత్వం స్వచ్ఛ రథం ప్రోగ్రామ్ని ప్రారంభించడం హర్షించదగ్గ విషయమని, దీనికి ప్రజలందరూ సహకరించి పరిశుభ్ర, ఆరోగ్యవంతమైన గ్రామ నిర్మాణలలో పాలు పంచుకోవాల్సిందిగా కోరారు.

## జాతీయ కరాటే పోటీల్లో బ్లాక్ బెల్ట్ సాధించిన నిహారికకు మంత్రి సుభాష్ అభినందనలు



**రామచంద్రపురం, పెన్ పవర్, నవంబర్ 18:**కాకినాడలో ఈ నెల 16న జరిగిన నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో బ్లాక్ బెల్ట్ సాధించిన రామచంద్రపురం విద్యార్థిని కారుమూరి లేఖ నిహారికను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అభినందించారు. మంగళవారం సాయంత్రం నిహారిక తన తల్లి దేవీప్రియతో కలిసి మంత్రి క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసింది.8వ తరగతి చదువుతున్న నిహారిక అనేక మంది పోటీదారులను వెనక్కు నెట్టి నేషనల్ కరాటే బ్లాక్ బెల్ట్ ఛాంపియన్‌గా నిలిచింది. కరాటేతో పాటు కిక్ బాక్సింగ్, బాక్సింగ్, క్లాసికల్ డాన్స్ వంటి విభాగాల్లోనూ ఆమెకు విశేష నైపుణ్యం ఉన్నట్లు తెలిసింది. అంతర్జాతీయ స్థాయిలో కూడా గోల్డ్ మెడల్స్ సాధించిన ప్రతిభావంతురాలు నిహారికకు మంత్రి సుభాష్ శుభాకాంక్షలు తెలియజేశారు.నిహారిక ప్రతిభను ప్రోత్సహించేందుకు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఇప్పటివరకు రూ.1,30,000 ఆర్థిక సహాయం అందించినట్లు తెలిసింది. రాబోయే నేషనల్ కిక్ బాక్సింగ్ పోటీల్లో కూడా బంగారు పతకం సాధించాలని మంత్రి సుభాష్, ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం ఆశీర్వదించారు.కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంతరాయ్, కంచుమర్తి బాబురావు, కృష్ణారావు , నాగార్జున, తదితర కూటమి నాయకులు పాల్గొని, నిహారికను మరియు ఆమె కోచ్ మాస్టర్ బి.కె. రత్నంను అభినందించారు.

## శ్రీ భద్రకాళి సమేత వీరేశ్వర స్వామి ఆలయంలో భారీ అన్నదానం..

- ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పూర్ణకుంభంతో ఘన స్వాగతం..






**కోరుకొండ, పెన్ పవర్, నవంబర్ 18:**కోరుకొండ మండలం బూరుగుపూడి గ్రామంలో ఘనంగా శ్రీ భద్రకాళి సమేత వీరేశ్వర స్వామి ఆలయంలో భారీ అన్నదాన కార్యక్రమం మరియు పూజ కార్యక్రమలు నిర్వహించారు. మంగళవారం ఉదయం కొవ్విడి సత్రాజు ఆధ్వర్యంలో ఆలయం వద్ద స్వామివారికి లక్ష పత్రి పూజ ఘనంగా ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రాజానగరం నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికిన ఆలయం కమిటీ సభ్యులు వేద పండితులు స్వామి వారిని దర్శించి వేద పండితుల మంత్రోశ్చరణలతో స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు అడపా శ్రీనివాస్, మామిడి నాగార్జున,అడ్డాల శ్రీను, మనశీబు సూర్యనారాయణ, పోలేపల్లి రామారావు, భక్తులు పాల్గొన్నారు..

## ఆలమూరు డిటిగా మంగారావు బాధ్యతలు స్వీకరణ.



**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 18:**ఆలమూరు మండల రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ గా టి.మంగారావు ఫుల్ అడిషనల్ చార్జ్ తో బాధ్యతలు మంగళవారం స్వీకరించారు. ఈయన ప్రస్తుతం ఇదే కార్యాలయంలో సర్వే డిటిగా కొనసాగుతున్నారు. ఇప్పటివరకు డీటీగా వ్యవహరించిన సుబ్బరాజు కలెక్టర్ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు.

# రైతుల ప్రయోజనాలే ప్రభుత్వ లక్ష్యం





**- ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ**

**అంబాజీపేట:, పెన్ పవర్, నవంబర్ 18:**ధాన్యం కొనుగోలు ప్రక్రియలో దళారులకు ఎలాంటి అవకాశమూ ఇవ్వబోమని, రైతుల ప్రయోజనాలే ప్రభుత్వ లక్ష్యమని పి. గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. చిరతపూడి సొసైటీ అధ్యక్షులు రంపం సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణను పారదర్శకంగా నిర్వహిస్తామని, ప్రతి ఒక్క రైతు పంటను ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేస్తుందని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో దళారులకు ఎలాంటి అవకాశమూ ఇవ్వబోమని, రైతుల ప్రయోజనాలే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియొఇగం చేసుకోవాలని సూచించారు.

ఈనెల 19తేదీన అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుల బ్యాంకు ఖాతాల్లోకి సొమ్ము జమ అవుతుందని చెప్పారు. రైతులకు ఇచ్చిన హామీని నెరవేర్చుతూ, ఈ నిధులు రైతుల జీవితాల్లో ఆనందం నింపుతాయని ఆయన అన్నారు.

అంతకుముందు జాతీయ సహకార వారోత్సవాల్లో భాగంగా సొసైటీ వద్ద సహకార పతాక ఆవిష్కరణ ను ఎమ్మెల్యే ఎగరవేసారు.

ఈ కార్యక్రమంలో పి.గన్నవరం నియోజకవర్గ టిడి కోఆర్డినేటర్ దాసరి వీరవెంకట సత్యనారాయణ, సర్పంచ్ కోట బేబిరాణి, మాజీ సర్పంచ్ సరెళ్ళ వెంకటేశ్వర్లు, ఎం.పి.టి. నేతల నాగారు, అయ్యగారి సూరిబాబు, రంపం వీర భద్ర రావు, బొడ్డు శ్రీ రామచంద్ర మూర్తి, డైరక్టర్ లు బంగారు కామరాజు, తోట అర్జునరావు, వార శ్రీనుబాబు, సానబోయిన అర్జునురావు కొత్తలంక సుబ్బారావు, సంఘ సిఈవో పెచ్చెట్టినారాయణ మూర్తి , అగ్రికల్చరల్ అసిస్టెంట్ కూటమి నాయకులు కార్యకర్తలు సొసైటీ చైర్మన్, డైరెక్టర్లు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## విజ్ఞానాన్ని పెంచే గ్రంథాలయాలను వినియోగించుకోవాలి

గ్రంథాలయాధికారి పాలంకి నాగరాజు



**పెద్దాపురం, పెన్ పవర్, నవంబర్ 18 :** విజ్ఞానాన్ని పెంచే గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయాధికారి పాలంకి నాగరాజు అన్నారు. పెద్దాపురం పట్టణంలో స్థానిక ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో జరుగుతున్న 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం విద్యార్థినీ, విద్యార్థులకు క్విజ్, చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయాల అధికారి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని, నేటి పోటీ ప్రపంచంలో ప్రతీ ఒక్కరూ సామాజిక పరిస్థితులపై అవగాహన పెంచుకోవాలన్నారు. విద్యార్థులతో పాటు పౌరులందరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో లూథరన్, సాగర్, జేఎన్ఎం, వీర్రాజు, డి.బి.గవర్నమెంట్ గర్ల్స్, తదితర ఉన్నత పాఠశాలలకు చెందిన సుమారు 80 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలు జె.ఎన్.ఎం ఉన్నత పాఠశాల హెచ్ఎం తమ్మిరెడ్డి రమేష్, ఎం.ఎం. ప్రాథమిక పాఠశాల హెచ్ఎం పెంకె పద్మశ్రీ పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్. పావని, మూర్తి, గ్రంథాలయ సిబ్బంది సింగం బుల్లియ్య, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు రూ.39.20 లక్షల విలువైన 4 డ్రోన్లు: రూ.31.36 లక్షల సబ్సిడీతో పంపిణీ చేసిన కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ



**కరప, పెన్ పవర్ నవంబర్ 18**: కరప మండలంలో వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా రైతులకు డ్రోన్ల పంపిణీతో పాటు, ధాన్యం కొనుగోలు పురోగతిని, తద్వారా రైతు ఖాతాల్లోకి జమ అయిన సొమ్ము వివరాలను కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ వెల్లడించారు. రైతులకు అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు ఉప ముఖ్యమంత్రి, మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. మంగళవారం మండల కేంద్రం కరప రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి రైతు శ్రేయస్సు దిశగా కీలక అడుగు వేశారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా రూ.39.20 లక్షల విలువైన నాలుగు అధునాతన వ్యవసాయ డ్రోన్లను నలుగురు లబ్ధిదారులైన రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా రైతులకు ఏకంగా రూ.31.36 లక్షల భారీ సబ్సిడీని ప్రభుత్వం అందించగా, లబ్ధిదారులు కేవలం రూ.7.84 లక్షలు మాత్రమే చెల్లించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నానాజీ మాట్లాడుతూ, కరప మండలంలో మొత్తం 18 ధాన్యం కొనుగోలు కేంద్రాలు చురుకుగా పనిచేస్తున్నాయని, అందులో కరప గ్రామ కొనుగోలు సెంటర్‌ను పరిశీలించడం జరిగిందని తెలిపారు. మండలం మొత్తం 19,599 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం కాగా, ఇప్పటికి 425 మంది రైతుల నుండి 1965 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు పూర్తి చేశామని ప్రకటించారు. అత్యంత ముఖ్యమైన విషయం ఏంటంటే, కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన రూ.4 కోట్ల 54 లక్షల సొమ్మును కేవలం 24 గంటలలోపే రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరిగిందని వెల్లడించారు. రైతన్నల శ్రేయస్సుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పెద్దపీట వేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్కి, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్కి, వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చం నాయుడుకి ఈ సందర్భంగా రైతుల తరపున ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ముద్రగడ్డ రమేష్, బోగిరెడ్డి కొండ బాబు, యాళ్ల వీర వెంకట సత్యనారాయణ(పండు), రెడ్డి వీర వెంకట సత్యనారాయణ, బోగిరెడ్డి గంగాధర్, కరప సబ్ డివిజన్ ఎడిఏ కే బాబురావు, మండల వ్యవసాయ అధికారిని ఇమ్మిడిశెట్టి సత్య, రైతులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నరసన్న దీపోత్సవంలో రొంగల శ్రీను దేవిక దంపతులు..



**కోరుకొండ, పెన్ పవర్, నవంబర్ 18:** కోరిన కోరికల తీర్చే కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దీపోత్సవములో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వెస్ట్ గానుగూడెం సర్పంచ్ రొంగల శ్రీను దేవిక దంపతులు,బొడ్డు ముఖేష్ రమ్య దంపతులు పాల్గొన్నారు.స్వామి వారి మెట్ల మార్గాన్న దీపాలు వెలిగించి ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారి పాదాల వద్ద వేద పండితులచే పూజా కార్యక్రమాలు దీపాలంకరణ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కటకం చలం, తెలగంశెట్టి శ్రీను, కర్రీ గణేష్, బడగళ్లపాటి శ్రీను, కామిశెట్టి దొరబాబు, తదితరులు పాల్గొన్నారు.

## నషాముక్త భారత్ అభియాన్ ఐదేళ్లు పూర్తి

### జెఎన్ టియు లో అవగాహన కార్యక్రమం



**కాకినాడ, పెన్ పవర్,నవంబర్ 18:**
మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కేంద్రప్రభుత్వం చేపట్టిన నషాముక్త భారత్ అభియాన్ ఐదేళ్లు పూర్తయిన నేపథ్యంలో, జాతీయ స్థాయిలో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా కాకినాడ జేఎన్టీయూ విశ్వవిద్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. అలుమ్ని ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జేఎన్టీయూ విద్యార్థులు, గవర్నమెంట్ ఐటిఐ కళాశాల విద్యార్థులు కలిసి ముందుగా భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ఉద్దేశించి మాట్లాడిన కాకినాడ జిల్లా విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల %డ% వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు ఎ.వై. శ్రీనివాస్ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవితాన్ని గడుపుతూ దేశ భవిష్యత్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తరువాత అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎస్. శ్రీనివాస్, సహాయ సంచాలకులు ఎ.వై. శ్రీనివాస్ విద్యార్థులతో నషాముక్త భారత ప్రతిజ్ఞ చేయించి, వారి మొబైల్స్ ద్వారా ఈ-ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన వర్చ్యువల్ సమావేశంలో పాల్గొన్నారు. కార్యక్రమంలోడా. ఆర్.ఎస్. రావు, రిజిస్ట్రార్, జేఎన్టీయూ,కాకినాడ
డా. ఎన్. మోహనరావు, ప్రిన్సిపాల్, జేఎన్టీయూ కాకినాడ.ఎస్. శ్రీనివాస్, అదనపు ఎస్పీ, కాకినాడ. ఎ.వై. శ్రీనివాస్, సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల %డ% వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆంజనేయులు, ఈగిల్ టీమ్
డా. కాటన్, సైకియాట్రిస్ట్, జిజిహెచ్ కాకినాడ.ఎం.వి.జి. వర్మ, ప్రిన్సిపాల్, ఐటిఐ కాకినాడ.డా. జి. శ్యామ్ కుమార్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్,డా. ఎన్. వినయ్ కుమార్, నోడల్ ఆఫీసర్, ఎన్ ఎమ్ బి ఏ ప్రోగ్రామ్, జేఎన్టీయూ.అలాగే జిల్లా వ్యాప్తంగా డ్రగ్ డీ-అడిక్షన్ సెంటర్లు నిర్వహిస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు.

## ఐక్యతకు వన సమారాధనలు



**అంబాజీపేట: పెన్ పవర్, నవంబర్ 18:**కార్తీ మాసం సందర్భంగా గంగలకుర్రు లో రజక సంఘీయుల వన సమారాధన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకురాలు దివంగతనేత. పి. గన్నవరం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పులపర్తి నారాయణ మూర్తి కుమార్తె పులపర్తి సుజాత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంఘీయులంతా ఐక్యతతో వన సమారాధనకు నిర్వహించుకోవడం చాలా సంతోమన్నారు. ఈ కార్యక్రమంలో తాలూకా అధ్యక్షులు పేట ఏడుకొండలు, అంబాజీపేట మండలం అధ్యక్షులు నేదునూరి కళ్యాణ్, గంగలకుర్రు గ్రామ రజక సంఘం అధ్యక్షులు అధికారపు శ్రీనివాసరావు, నాయకులు పసుపులేటి రాము అధికారపు బాబ్జి, కమిడి అబ్బు, కుళ్ళ పనసరామయ్య, నేదునూరు గురు ప్రసాద్, అధికారపు గురుప్రసాద్, కాగితాపల్లి సుబ్బారావు, టిడిపి నాయకులు యర్రంశెట్టి వీరభద్రావు, దాసరి శ్రీ నివాసరావు, రజక సంఘ సభ్యులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## జోగన్నపాలెంలో రూ 29 లక్షలతో అంతర్గత రోడ్ల నిర్మాణం





**కూటమి పాలనలో పల్లె ప్రగతి**

**ఏలూరు నవంబర్ 18 పెన్ పవర్:** పల్లెల ప్రగతిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని దెందులూరు మండలం జోగన్నపాలెం గ్రామంలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి రూ 29 లక్షల నిధులు మంజూరు చేసిందని జోగన్నపాలెం సొసైటీ అధ్యక్షులు పసుమర్తి మధు తెలిపారు. ఆ నిధులతో ఆ నిధులతో గ్రామంలోని శివాలయం ప్రాంతంలో ఓసి బిసి ప్రాంతాలలో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని గ్రామ సర్పంచ్ పసుమర్తి పసుమర్తి రాజేశ్వరి తెలిపారు.

**అభివృద్ధికి పచ్చ జెండా**

తెలుగుదేశం పాలనలో గ్రామాల అభివృద్ధి చెందుతున్నాయి అని జోగన్నపాలెం సొసైటీ అధ్యక్షులు పసుమర్తి మధు అన్నారు నియోజకవర్గ శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పనకు ఉపాధి హామీ పథకం నిధులు రూ.29 లక్షలు మంజూరు చేయించారన్నారు ఆ నిధులతో గ్రామంలోని శివాలయం ప్రాంతంలో ఓసి, బిసి,ప్రాంతాల్లో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. గత వైకాపా పాలనలో నిర్లక్ష్యానికి గురైన పల్లెలకు మహర్దశ పడుతోందన్నారు. గత వైకాపా ప్రభుత్వం పల్లెలను నిర్లక్ష్యం చేసిందని పంచాయతీ నిధులను పక్కదారి పట్టించి పట్టించిందని, ఆర్థిక సంఘం నిధులు ఇతర పథకాలకు మళ్లించిందాని ఫలితంగా గ్రామాల్లో మౌలిక వసతులు కరవయ్యాయని అన్నారు. పారిశుద్ధ్య పనులు చేయలేని పరిస్థితి గత ప్రభుత్వ పాలనలో ఉండేదని సర్పంచులు సొంత నిధులతో ఖర్చు చేయగా వాటి బిల్లులు రాక అప్పుల పాలయ్యారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో గ్రామాలకు మంచి రోజులు వచ్చాయని, దీంతో పల్లె వాసుల కష్టాలు తీరని ఉన్నాయని అన్నారు. ఉపాధి హామీ నిధులతో రోడ్లు మురుగు కాలువలు రహదారులు ఇతర సౌకర్యాలు సమకూరేల అధికారులు ప్రణాళికలు రూపొందించారన్నారు. గ్రామంలో అంతర్గత రహదారుల నిర్మాణ పనులను గ్రామపంచాయతీ కార్యదర్శి జి టి ఆనంద్ కుమార్, నేతృత్వంలో సచివాలయం సిబ్బంది వీఆర్వో నిర్మాణం పనులను పర్యవేక్షించారు.



# మెట్ట ప్రాంతంలోముమ్మరంగా సాగుతున్న వరి కోతలు





**గోపాలపురం, పెన్ పవర్, నవంబర్ 18.**మెట్ట ప్రాంతంలో వరి కోతలు ప్రస్తుతం ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ ఏడాది వాతావరణం అనుకూలించక వరి నాట్లు ఆలస్యంగా జరిగాయి. ప్రస్తుతం పంట ఏపుగా పెరిగి చేతుకొచ్చింది .రైతులు పంటను కోసేపనిలో నిమగ్నమై ఉన్నారు. కొన్నిచోట్ల అక్టోబర్ చివరి వారంలో నవంబర్ మొదటి వారంలో వరి కోతలు చేయవలసి ఉంది. అయితే వరుస తుఫానులు కారణంగా పంట కోయడానికి అవకాశం లేక రైతులు ఆకాశము వైపు ఎగాదిగా చూశారు. ప్రస్తుతం వాతావరణం పొడిగా ఉండటంతో రైతులు వరి కోత పనులు ప్రారంభించారు. ప్రతి గ్రామంలో ఉన్న వరి పంటను కోసి రహదారులపై ఆరబెడుతున్నారు. ఈ ఏడాది దిగుబడి ఆశాజనకంగా ఉండడంతో రైతులు ఆనందం చేస్తున్నారు. అయితే
రైతులను ఇప్పటివరకు వరుసతుఫానులు వెంటాడాయి.అల్పపీడనాలు కారణంగా ఓ మోస్తారు నుండి భారీ వర్షాలు తరచూ కురుస్తున్నాయి. దీంతో వివిధ రకాల పంటలు దెబ్బతిన్నాయి. ముఖ్యంగా వరి పంటలు కోసే సమయంలో వస్తున్న వర్షాలు కారణంగా పంటకు తీవ్ర నష్టం వాటిల్లుతున్నదని రైతులు గగ్గోలు పెడుతున్నారు. వాయుగుండం నుండి తేరుకున్నామన్న సమయంలో మళ్లీ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడుతుందన్న సమాచారంతో రైతులు బెంబేలెత్తి పోతున్నారు. ప్రస్తుతం వరి కోతలు ముమ్మరంగా జరగడం, ధాన్యాన్ని ఆరుబయట రోడ్లపై ఆరబెట్టడం వంటి పరిణామాలు జరుగుతున్నాయి. ఈ పరిస్థితుల్లో వర్షాలు వస్తే తమ పరిస్థితి ఏమిటని రైతులు వాపోతున్నారు. ఈ ఏడాది పంట దిగుబడి బాగుంది ఖర్చులు వస్తాయని భావిస్తుండగానే పిడుగు లాంటి వార్త రైతుల్ని భయాందోళనకు గురి చేస్తున్నదని చెబుతున్నారు.దీంతో రేయింబ వళ్లు పొలాల్లోనే ఉండి వరి కోత యంత్రాల సహాయంతో పంటను కోసి ధాన్యాన్ని భద్రపరుస్తున్నారు. ఆరబెట్టగా ఎండిన ధాన్యాన్ని బస్తాల్లో నింపి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు లారీలపై తరలిస్తున్నారు. ఏది ఏమైనా ఈ ఏడాది వర్షాలు అన్ని పంటలకు తీవ్ర నష్టాన్ని చేకూర్చే అనడంలో ఎటువంటి సందేహం లేదు.



## జన గణనలో కుల గణన చేపట్టాలని

* సీపీఐ నిరసన ప్రదర్శన




**రాజమహేంద్రవరం, పెన్ పవర్ నవంబర్ 18**: దళిత, బహుజన, గిరిజనులు మోడీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్యంగా పోరాటం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద సామాజిక న్యాయం, ఆత్మగౌరవం జన గణనలో కుల గణన చేపట్టాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు మాట్లాడుతూ, సిపిఐ జాతియ సమితి పిలుపుమేరకు జనగణలో కులగణన చేపట్టాలని, సామాజిక న్యాయం ఆత్మగౌరవం తదితర అంశాలపై దేశ వ్యాప్తంగా ఈ కార్యక్రమం జరుగుతుందని ఆయన అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చి గత 11 ఏళ్ళ కాలంలో దళిత,గిరిజన, మైనార్టీ, వర్గాలపై దాడులు మితిమీరి పోయాయని మధు అన్నారు. దేశంలో మతోన్మాద పాలన సాగుతుందని ఆయన అన్నారు. అణిచివేత, అంటరానితనం, కుల ,మత వివక్షత ,హింస పేట్రేగిపోతుందని ఆయన అన్నారు. ఆర్ఎస్ఎస్ సంఘ పరివార్ కను సన్నలలో భారత రాజ్యాంగ, ప్రజాస్వామ్య వ్యతిరేక పాలన కొనసాగుతుందని ఆయన చెప్పారు
రాష్ట్రంలో దాదాపు 143 వెనుకబడిన కులాలు ఉన్నాయని గత స్థానిక సంస్థల్లో బీసీలకు కేటాయించిన స్థానాలు తగ్గించడం వలన వేల సంఖ్యలో స్థానిక సంస్థలకు చెందిన పదవులు బీసీలు కోల్పోయారని మధు అన్నారు.రాష్ట్రంలో కూడా జనగణన లో కులగణను చేపట్టి కులాల ప్రతిపాదన బీసీలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయించాలని మధు కోరారు. భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యకు హక్కులను హరించే దుష్టశక్తులను తిప్పికొట్టేందుకు దళితులు, గిరిజనులు ,బహుజనులు మైనార్టీలు ఐక్య పోరాటానికి సిద్ధం కావాలని మధు పిలుపు నిచ్చారు.
అనంతరం రాజమ%శీ%ద్రి సబ్ కలెక్టర్ ఆఫీస్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు
ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జట్ల సంఘం అధ్యక్షులు కే రాంబాబు సిపిఐ నగర కార్యదర్శి వి కొండలరావు సహాయ కార్యదర్శి పి లావణ్య జట్ల లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సప్ప రమణ ఏ ఐ వై ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి త్రిమూర్తులు ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ సునీల్ మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు పి కొండావతి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు రెడ్డి రమణ అల్లం వెంకటేశ్వరరావు జట్ల సంఘం అధికార బాడి నల్ల రామారావు దేవుడు బాబు కాళ్ళ అప్పలనాయుడు రెడ్డి వెంకట్రావు పార్టీ నగర కార్యవర్గ సభ్యులు టి నాగేశ్వరరావు పార్టీ జిల్లా సమితి సభ్యులు కాకి శారద పోలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన మరనాత మహిమోత్సవాలు

కన్వీనర్ రెవ. జె జె వి శామ్యూల్



**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 18:**ఆలమూరు మండలంలోని కీర్తి శేషులు, రెవ. జె ప్రభుదాసు స్థాపించిన రూపాంతర దేవాలయం బైబిల్ మిషన్ చింతలూరు ఆధ్వర్యంలో మంగళవారం నుండి గురువారం వరకు ఘనంగా మరనాత మహిమోత్సవాలు జరుగనున్నాయి. మొదటి రోజు సభ ఘనంగ ప్రారంభం అయింది అని ఈ మహోత్సవాలకు ఆహ్వానితులు, విశ్వాసులు భారీగా హాజరు కావడంతో విశేషోత్సాహ వాతావరణం ఏర్పడింది అని చింతలూరు కొత్తూరు సెంటర్ రోడ్ వద్ద ప్రారంభమైన ఈ కార్యక్రమం లో కన్వీనర్ రెవ. జె జె వి శామ్యూల్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ మహోత్సవాలు ఏసు ప్రభువు యొక్క మహత్తును విశదీకరించేందుకు అనేక అవకాశం కల్పిస్తున్నాయని తెలిపారు. మొదటి రోజు కార్యక్రమంలో ప్రసంగించిన దైవ జనులు ఏసు ప్రభువు ప్రేమ, దయ, శ్రేష్టత, మరియు ఆయన మరణం ద్వారా క్షమాపణ దొరుకును అని అయిన గొప్పతనాన్ని వివరించారు. భక్తులను ఆధ్యాత్మికంగా బలపరచడం లక్ష్యంగా ఈ మూడు రోజుల క్రైస్తవ మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా ఇక రేపటి, గురువారం సభల్లో కూడా స్థానిక క్వయిర్ చే సుమధుర సంగీతము, ఆకర్షణీయ ప్రసంగాలతో కొనసాగనున్నయి అని ఈ మహోత్సవాల ద్వారా విశ్వాసులు ఆధ్యాత్మిక శక్తిని పొందుతూ, జీవితాలు అభివృద్ధి చేసుకొనే అవకాశాన్ని పొందవచ్చు అని సామ్యూల్ తెలిపారు

## భక్తులతో కిక్కిరిసిన జనార్ధన స్వామి ఆలయం

* పలు జిల్లాల నుండి భక్తులు తాకిడి



**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 18:**కార్తీక మాసం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు లో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత జనార్ధన స్వామి వారి ఆలయానికి భక్తులు పోటెత్తారు.ఆదిలాబాద్,వైజాగ్ గాజువాక,అనపర్తి,రాయవరం రాజమండ్రిచెందిన భక్తులు,పలు జిల్లాల నుంచి బస్సుల్లో వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు సాదర స్వాగతం పలికారు. భక్తులంతా స్వామివారిని దర్శించుకున్నారు.అనంతరం ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వారికి తీర్థ ప్రసాదాలు అందించారు. మహా పవిత్రమైన కార్తీక మాసంలో జనార్ధన స్వామి దర్శనం చాలా ఆనందాన్ని కలిగించిందని భక్తులు సంతోషం వ్యక్తం చేశారు.

## బొర్రాకామేశ్వరి,కుఉచితంగాకొత్తస్కూటీ అందజేత



**-విశ్వహిందూధర్మపరిరక్షణ అధ్యక్షులుకంబాల శ్రీనివాసరావు**
**-సనాతనధర్మంకోసం కాలనడకన సేవచేస్తున్న బొర్రాకామేశ్వరి,**
**వి.ఆర్.పురం పెన్.పవర్.నవంబర్.18**
మండలంలోని వడ్డిగూడెంగ్రామానికి చెందిన బొర్రా కామేశ్వరి,సనాతనధర్మంకోసం కాలనడకన పలుగ్రామాలు తిరిగుతూ సేవచేస్తున్నగిరిజనేతర ఆడబిడ్డ,బొర్రాకామే శ్వరి,కు విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు బి.జె.పి.నాయకులు కంబాలశ్రీనివాసరావు,మంగళవారం కొత్తస్కూటీ,సేవకోసంఉచితంగా అందజేయడంజరిగింది.
విశ్వహిందూధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు బి.జె.పి.నాయకులు కంబాలశ్రీనివాసరావుకు బొర్రా కామేశ్వరి కృతజ్ఞతలు తెలిపారు.ఈసందర్భంగా బొర్రాకామేశ్వరి,మాట్లాడుతూ ప్రతిఒక్కరూ సనాతన హిందూధర్మాన్ని కాపాడుకుంటూ ముందుకుఅడుగులు వేయాలని,హిందువులనుఆమెకోరారు.

## భవిత కేంద్రం సందర్శించిన కేంద్ర అధికారుల బృందం





**గంగవరం, పెన్ పవర్ ,నవంబర్ 18:**మండలంలోని నెల్లిపూడి లో గల భవిత కేంద్రాన్ని మంగళవారం కేంద్ర ప్రభుత్వ డిప్యూటీ సెక్రెటరీ జస్బీర్ సింగ్ ఆధ్వర్యంలోని అధికారుల బృందం సందర్శించారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. భవిత కేంద్రంలో కావలసిన ఇతర సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు యుడిఐ కార్డులను పంపిణీ చేశారు. ఆన్లైన్లో స్కాలర్షిప్ కు దరఖాస్తు చేసుకోవాలని, ప్రత్యేక అవసరాలు గల వ్యక్తుల కోసం ఉద్యోగాల నియమాకం గురించి వివరించారు. మండలంలో 102 మంది ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు ఉండడం జరిగిందని అధికారులు వివరించారు. పాఠశాలలో ఆర్ ఓ ప్లాంట్ ఏర్పాటు ప్రహరీ గోడ నిర్మాణం అవసరమని ఉపాధ్యాయులు వివరించగా నివేదికలు పంపించాలని స్థానిక అధికారులను ఆదేశించారు. వీరి వెంట ఎంపీడీవోలు లక్ష్మణరావు ,బాపన్న దొర, ఎంఈఓ మల్లేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు హేమలత కుమారి, ఐఆర్టి లచ్చబాబు తదితరులు ఉన్నారు.

## గ్రామాలు, పరిశుభ్రత, పచ్చదనంపై అవగాహన- ఎంపీడీవో ఏ రాజు



**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 18:**మండలంలోని 18 గ్రామ పంచాయతీలను పరిశుభ్రంగా పెట్టుకునేందుకు ఎంపీడీవో ఏ రాజు ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఆలమూరు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం గ్రామ సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు పరిశు భ్రత, పచ్చదనంతో ఉండేందుకు ఉన్నతాధికారుల ఆదేశాలతో ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని గ్రామాలు పరిశుభ్రంగా పెట్టుకునేందుకు ప్రజలకు పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో అవగాహన కల్పించాలని గృహాల నుండి రోడ్లపైకి మురుగునీరు, వెయ్యకుండా తెలపాలని దానివల్ల గ్రామం నందు అపరిశుభ్రత ఏర్పడి సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని తెలిపారు.పబ్లిక్ ట్యాప్ వద్ద, అవసరం ఉన్నవరకే త్రాగునీరు పట్టుకుని మంచినీరు వృధా కాకుండా చూసుకోవాలని సూచించారు.గ్రామాలు పరిశుభ్రత పచ్చదనంతో ఉండాలంటే ప్రజల ప్రతి ఒక్కరు సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏవో ఎంవి మెహర్ ప్రకాష్, ఏపీవో అరుణకుమారి, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధానంపై విద్యార్థులకు అవగాహన



**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 18:** మండలంలోని మూలస్థాన అగ్రహారం పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు ప్రజాస్వామ్యంలో ఎన్నికల పై అవగాహన కల్పించడంలో భాగంగా ప్రధానోపాధ్యాయురాలు ఐ అన్నపూర్ణాదేవి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థి నాయకుని (ఎస్పీఎల్) ఎన్నికలు నిర్వహించారు.9వ తరగతి విద్యార్థి ఉప్పులూరి దివ్యశ్రీ నరేష్ పాఠశాల విద్యార్థి నాయకుడిగా ఎన్నికయ్యాడు. ఈ ఎన్నికలను సాధారణ ఎన్నికల మాదిరిగా బ్యాలెట్లు, బ్యాలెట్ బాక్స్ సిద్ధం చేసి నిర్వహించారు. 6 నుండి 10 వ తరగతి విద్యార్థుల వరకు అందరికీ ఓటు ఏ విధంగా వేయాలో, నచ్చిన అభ్యర్థిని ఏ విధంగా ఎన్నుకోవాలో వివరించారు. 100 శాతం ఓట్లు చెల్లుబాటు కావడం విశేషం. భద్రత, పోలింగ్ ఏజెంట్లుగా,ఎన్నికల సిబ్బందిగా విద్యార్థులు వ్యవహరించారు.ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ లంక వరప్రసాదరావు ఎన్నికల అధికారిగా పర్యవేక్షించారు. విద్యార్థులను ఎన్నికల వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం సర్పంచ్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 1 బి అప్పాజీ, ఎంఈఓ 2 ఎన్ రాజు, విద్యా కమిటీ చైర్మన్ కే శేషమణి, ఉపాధ్యాయులు ఆర్ కె రాజా, డి గోపి, ఎం పరమాత్మ, కే రామకృష్ణ, ఎం సీతామహాలక్ష్మి, బి శేషా కుమారి పాల్గొన్నారు.

# సర్వీస్ రోడ్డు నిర్మాణం పారదర్శకంగా నిర్మించాలి.





- మడికి, చెముడులంక వద్ద స్థితిగతులు పరిశీలించిన ఆర్డీవో.
- చెముడులంకకు భారీ నష్టం అంటూ ఆర్డీవో వద్ద బాధితుల ఆవేదన.

**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 18:**మడికి కూరగాయ మార్కెట్ నుంచి చొప్పెల్ల రైస్ మిల్ వరకు నాలుగు లైన్ల 216 ఎ జాతీయ రహదారికి సర్వీసు రోడ్డు నిర్మాణాలు అత్యంత పారదర్శకంగా జరగాలని ఆర్డీవో పి శ్రీకర్ హైవే సిబ్బందికి ఆదేశించారు. ఈ మేరకు మండలంలోని మడికి చెముడు లంక వద్ద స్థితి గతులను హైవే స్థానిక మండల అధికారులతో కలిసి మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ నిజానికి ఈ సర్వీస్ రోడ్డు మడికి కూరగాయల మార్కెట్ నుండి చొప్పెల్ల లాకుల వరకు సుమారు మూడు కిలోమీటర్ల మేర మంజూరు కాగా నిర్మించనున్నారు. తొలుత ఆక్రమణల తొలగింపుకు చర్యలు చేపట్టారు. ఇప్పటివరకు కాంట్రాక్టర్లు మొదలు పెట్టేందుకు రావడం గ్రామస్తులు అడ్డుకోవడం రోజు పరిపాటయింది. అయితే ముందుగా ఖాళీ ప్రదేశాలను శుభ్రం చేసి కల్వర్టులు డ్రైనేజీ వంటివి నిర్మిస్తూ వెళ్తామన్నారు. అయితే సమస్య ఉన్న చోట ఉన్నత అధికారులు, స్థానికలతో చర్చలు జరిపి చర్యలు తీసుకోవాలని యంత్రంగానికి ఆయన సూచించారు. ఈ రోడ్డు జాతీయ రహదారి మార్జిన్ వైట్ గీత నుంచి 12 మీటర్ల వరకు ఈ సర్వీస్ రోడ్ నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే మొత్తం 12 మీటర్లలలో ప్రస్తుత రోడ్డుకు మార్జిన్ గా మీటరు, ఒక మీటరు డివైడర్, ఆ తర్వాత 7.5 మీటర్లు సర్వీస్ రోడ్, మీటర్ నర డ్రైనేజీ నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఆ తర్వాత మరో మీటరు విద్యుత్తు స్తంభాల ఏర్పాటుకు కేటాయిస్తారు. ఇలా 12 మీటర్ల వెడల్పుతో ఈ సర్వీస్ రోడ్డు ఎంతో అనువుగా తయారవుతుందన్నారు.

**చెముడులంక పరిధిలోనే ఎక్కువ నష్టం ఆర్డీవో వద్ద బాధితుల ఆవేదన.**

మొత్తం మూడు కిలోమీటర్ల పొడవులో చెముడులంక గ్రామ పరిధిలోనే అత్యధిక షాపులు, ఇల్లు ఉన్నాయని తీవ్రంగా నష్టపోతున్నామని బాధితులు ఆర్డీవో వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. అయితే పూర్తిస్థాయిలో భూ సేకరణ చేపట్టినట్లు నేషనల్ హైవే అధికారులు చెప్తుంటే కొందరు గృహ నిర్మాణదారులు తమకు అంత వెడల్పుకు సంబంధించి డబ్బులు ఇవ్వలేదని స్థానికులు వివరించారు. చెముడులంక పాత గ్రామ కంఠం పరిధిలో జాతీయ రహదారికి ఆరున్నర మీటర్లు మాత్రమే స్థలం ఉందని మిగిలిన ఐదున్నర మీటర్లకు నష్టపరిహారం ఇవ్వాలని వారు పట్టుబడుతున్నారు. దీనిపై స్పందించిన ఆయన రెవెన్యూ హైవే రికార్డులను పరిశీలించిన అనంతరం చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. దీనితోపాటు ఇక్కడ జాతీయ రహదారిపై అటు ఇటు రాకపోకలకు అధికారికంగా డివైడర్ లేదని దీంతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఆర్డిఓ దృష్టికి వారు తీసుకెళ్లారు. సమస్య ఉన్న చోట పరిస్థితిని సమీక్షించి చర్యలు తీసుకుందామని ఆయా ప్రదేశాలను నిలుపుదల చేసి ఖాళీ ప్రదేశాలలో పనులు పూర్తి చేయాలని ఆర్డీవో చివరగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ కేజే ప్రకాష్ బాబు, ఎంపీడీవో ఏ.రాజు, ఆర్ఐ రామాయమ్మ, హైవే అధికారులు, గుత్తేదారులు, వీఆర్వోలు, సర్వేలు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ 'ఓటు చోర్' ప్రచారం బూటకమని బీహార్ ఫలితాలే నిరూపించాయి

- విశాఖలో పెట్టుబడుల సదస్సు విజయవంతం
- స్టీల్ ప్లాంట్ ప్రయివేటు పరంటూ వైసిపి, వామపక్షాల దుష్ప్రచారం
- బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు వ్యాఖ్యలు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్ నవంబరు 18:** దేశాన్ని 50ఏళ్ళు పాలించిన కాంగ్రెస్ పార్టీకి ముఖ్య నాయకుడైన రాహుల్ గాంధీ చేసిన 'ఓటు చోర్' ప్రచారం బూటకమని బీహార్ ఎన్నికల్లో – వచ్చిన ఫలితాలు నిరూపించాయని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు వ్యాఖ్యానించారు. దేశ ఎన్నికల విధానంపై రాహుల్ గాంధీకి అవగాహన లేదని అర్థమవు తుందన్నారు. స్థానిక జిల్లా బిజెపి కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గుర్తింపు పొందిన ప్రతిపార్టీకి బూత్ స్థాయిలో ఏజెంట్లు ఉంటారని, ఎన్నికల కమిషన్ తరపున బూత్ లెవెల్ ఆఫీసర్ (బి ఎల్ ఓ) ఉంటారని, ఏడాదికి రెండుసార్లు ఓటర్ల నమోదు సందర్భంగా చేసిన చేర్పులతో ఓటరు జాబితాలు ప్రకటించి, అభ్యంతరాలు స్వీకరిస్తారని సోము వీర్రాజు గుర్తుచేసారు. పగడ్బందీగా ఎన్నికల వ్యవస్థ ఉన్నపుడు ఓటు చోర్ కి అవకాశం ఎక్కడ ఉంటుందని సోము వీర్రాజు ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి బూత్ స్థాయిలో ఏజెంట్లు కూడా లేరా అని ఆయన వాపోయారు. భారత్ లో ఎన్నికల నియమావళి, నిబంధనలు తెలియకుండా, రాహుల్ గాంధీ కనీస అవగాహన లేకుండా మాట్లాడ్డం శోచనీయమని ఆయన పేర్కొన్నారు. బీహార్ లో నితీష్ కుమార్ 10వసారి సీఎంగా ప్రమాణ స్వీకారం చేస్తున్నారని ప్రస్తావిస్తూ, ఆయన పాలన మెచ్చి ప్రజలు పట్టం కట్టారని సోము వీర్రాజు అన్నారు. రాహుల్ గాంధీ చేసిన ఓటు చోర్ తప్పుడు ప్రచారాన్ని బీహార్ ప్రజలు పట్టించుకోలేదన్నారు. చిన్న పిర్యాదు కూడా లేకుండా బీహార్ లో రెండు దశల్లో ఎన్నికలు ప్రశాంతంగా జరగడమే ఇందుకు నిదర్శనమని చెప్పారు.

విశాఖ స్టీలు ప్లాంట్ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాటలను తాను పూర్తిగా సమర్ధిష్తున్నట్లు సోము వీర్రాజు చెప్పారు. స్టీల్ ప్లాంట్ ప్రయివేటుపరం చేసేస్తారని వామపక్షాలు, వైసిపి వాళ్ళు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన విమర్శిచారు. స్టీల్ ప్లాంట్ ని లాభాల బాటలోకి తీసుకు రావడానికి కేంద్రం కృషి చేస్తోందని, రూ 15వేల కోట్లు సాయం అందించిందన్నారు. దేశం నాశనం కావాలనే రీతిలో దేశంలో కమ్యూనిస్టులు వ్యవహరిస్తుంటారని సోము వీర్రాజు ఎద్దేవా చేసారు.

విశాఖలో ఇన్వెస్ట్ మెంట్ సదస్సు విజయవంతం అయిందని అయిందని సోము వీర్రాజు అన్నారు. రాజమండ్రికి కూడా 100కోట్ల పెట్టుబడులు వస్తున్నాయన్నారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తిపై రాష్ట్రంలో ప్రత్యేక దృష్టి పెడుతున్నారని, దేశంలో తయారైన సోలార్ పవర్ ని భూటాన్, బంగ్లాదేశ్ లకు విక్రయిస్తున్నారని ఆయన చెప్పారు. ప్రభుత్వం కూడా సోలార్ విద్యుత్ ఉత్పత్తికి సబ్సిడీ ఇస్తోందన్నారు. పచ్చగడ్డితో సీఎన్జీ తయారు చేస్తున్నారని ఆయన చెప్పారు. డబుల్ ఇంజన్ సర్కార్ వలన సంక్షేమం, అభివృద్ధి, పారిశ్రామిక ప్రగతి, ఉద్యోగాల కల్పన రాష్ట్రం అన్ని అవకాశాలను అందిపుచ్చుకుంటోందని సోము వీర్రాజు అన్నారు. ఈ సమావేశంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, రాష్ట్ర కార్యదర్శి బొమ్ముల దత్తు, లక్ష్మీ ప్రసన్న, రేలంగి శ్రీదేవి, అడబాల రామకృష్ణ, రొంగలి గోపి, ఉన్నికృష్ణన్, మద్దిపాటి రజని, తదితరులు పాల్గొన్నారు

## మహిళలు స్వయంశక్తితో రాణించాలి.




**డిపిఎం ఆదియ్య..**

**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 18:**గ్రామీణ ప్రాంత యువతీ, యువకులు, రైతులు, మహిళలు మెరుగైన ఉపాధి అవకాశాలు పొంది, స్వయం శక్తితో రాణించాలని జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఆదియ్య అన్నారు. మండల శ్రీ శక్తి భవనంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కొత్తపల్లి ధనలక్ష్మి అధ్యక్షతన ఏపీఎం సత్తిబాబు ఆధ్వర్యంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరగతి ఎంటర్ప్రైజెస్ (ఏంఎస్ఎంఈ)పై మంగళవారం మండల స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల వారికి స్థానికంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు తక్కువగా ఉంటాయని, స్వయం ఉపాధి ద్వారా గ్రామీణ యువత అద్భుతాలు సృష్టించవచ్చన్నారు. మన చుట్టూ లభించే ముడి సరుకు, వనరులకు అనుగుణమైన పరిశ్రమలు స్థాపించడం ద్వారా యువత ఉపాధి అవకాశాలు పొందవచ్చన్నారు. తమతో పాటు మరింత మందికి ఉపాధి కల్పించవచ్చన్నారు. ఇందుకోసం కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యువకులు, మహిళలు, రైతులు గ్రామీణ హస్త కళాకారులను ప్రోత్సహిస్తూ మండలాల వారీగా అవగాహన సదస్సులు నిర్వహిస్తుందన్నారు. అలాగే మన ప్రాంతంలో ఎలాంటి పరిశ్రమలు స్థాపించడానికి అవకాశం ఉందో, వాటి స్థాపనకు మన చుట్టుపక్కల ఉన్న వనరులు ఏ విధంగా లభిస్తాయి, బ్యాంక్ రుణాలు పొందడం ఎలా మొదలైన అంశాల పట్ల అవగాహన సదస్సుల్లో ఔత్సాహికులకు ఆయన వివిధ శాఖల అధికారులతో కలసి వివరించారు. ప్రతి ఒక్కరూ సొంతంగా తమ కాళ్ళపై తాము నిలబడాలి అనుకునే వారంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏ.రాజు, వైద్యాధికారి డాక్టర్ డి.సాయి కిషోర్, ఏపిఎం వివన్ సత్తిబాబు, ఏపీఓ అరుణకుమారి, అకౌంటెంట్ కుమార్, ఇతర శాఖల అధికారులు, వివోఏ లు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిర్లింగార్చన.



**కె గంగవరం పెన్ పవర్ నవంబర్18:**కె గంగవరం మండలం పాతకోట గ్రామంలో కార్తీక మాసం ఆఖరి మంగళవారం గౌతమి గోదావరి నది ఒడ్డున ఉన్న శ్రీ భక్తాంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం ఆలయం ఎదుట ఆలయ అర్చకులు కొత్తలంక విద్యాధర్ శర్మ ఆధ్వర్యంలో సహస్ర జ్యోతిర్లింగార్చన, సహస్ర దీపాలంకరణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా స్వస్తిక్ ఓంకారం శివలింగాకారం ఏర్పాటుచేసిన ప్రమిదల్లో అమర్చిన కార్తీకదీపాలను భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అదేవిధంగా శెట్టిబలిజిపేటలో ఆంజనేయస్వామి గుడి వద్ద ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కార్తీక దీపరాధన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు.

## నీతి అయోగ్ ద్వారా గిరిజన ప్రాంతాల అభివృద్ధి

కేంద్ర డిప్యూటీ సెక్రటరీ జస్బీర్ సింగ్



**గంగవరం, పెన్ పవర్, నవంబర్ 18:**నీతి అయోగ్ అభియాన్ ద్వారా గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని భారత ప్రభుత్వ డిప్యూటీ సెక్రెటరీ జస్బీర్ సింగ్ అన్నారు. మంగళవారం అల్లూరి జిల్లా పర్యటనలో భాగంగా మండలంలో విస్తృతంగా పర్యటించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నీతి అయోగ్ అభియాన్ ద్వారా చేపడుతున్న చర్యలపై గంగవరం వై రామవరం మారేడుమిల్లి మండలాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గిరిజన ప్రాంత అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. నీతి అయోగ్ ద్వారా గుర్తించిన 40 రకాల అంశాలపై మండల స్థాయి అధికారుల బృందంతో చర్చలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు లక్ష్మణరావు, బాపన్న దొర, ఏ బీఎఫ్ లు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల అభివృద్ధికి కార్యకర్తలు కృషి చేయాలి -ఎమ్మెల్యే మద్దిపాటి



**గోపాలపురం, పెన్ పవర్, నవంబర్ 18.** అంగన్వాడి కేంద్రాల అభివృద్ధికి కార్యకర్తల చిత్తశుద్ధితో పనిచేయాలని గోపాలపురం శాసనసభ్యులు వెంకటరాజు అన్నారు. నియోజకవర్గంలోని ఆయా మండలాల్లోని గ్రామాల్లో మినీ అంగన్వాడి కేంద్రాల్లో పనిచేస్తున్న 13 మందికార్యకర్తలు ప్రధాన అంగన్వాడీ కేంద్రాల్లోని కార్యకర్తలగా పదోన్నతి పొందారు. ఎమ్మెల్యే ఉత్తర్వుల పత్రాలను కార్యకర్తలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అంగన్వాడి కేంద్రాలకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందిస్తున్నామన్నారు. పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వారికి నాణ్యమైన ఆహార పదార్థాలను సక్రంగా అందించాలని సూచించారు. నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల సంఖ్యను పెంచడానికి కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లజర్ల, దేవరపల్లి, గోపాలపురం మండలాలకు చెందిన అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

-ఎంపిపి తోట రవి, తదితరులు.



**కిర్లంపూడి, పెన్ పవర్, నవంబర్18:** ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి తోట రవి, ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, వీరవరం సొసైటీ అధ్యక్షుడు తోట గాంధీ అన్నారు. మంగళవారం కిర్లంపూడి మండలం వీరవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాసం ఐ కేర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించి వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కార్పొరేట్ ఆసుపత్రులు నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వీరవరం గ్రామ టిడిపి అధ్యక్షులు గొల్లపల్లి సూరిబాబు, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

**గంగవరం ,పెన్ పవర్ ,నవంబర్ 18:**గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ అధికారిని గంగాభవాని సూచించారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం స్థానిక శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు గ్రంథాలయ ఆవశ్యకతపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## 72వ సహకార వారోత్సవాలు



**టీ నర్సాపురం,పెన్ పవర్,నవంబర్ 18 :**మధ్యాహ్నం వారి గూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో మంగళవారం 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు అడపా నాగరాజు జెండాను ఎగరవేశారని సీఈవో జీభుజంగారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది, రైతులు, సొసైటీ పరిధిలో గల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. డివిజనల్ సహకార అధికారి రవికుమార్ నూజివీడు సహకార వారోత్సవాల యొక్క విశిష్టతను మరియు రైతుకి సొసైటీ అందించే సేవలు గురించి చెప్పారు సొసైటీ రైతులకు, విశిష్ట సేవలు విభిన్న సేవలు జరిగిన అభివృద్ధి గురించి ఆయన వివరించారు.

## శ్రీ పంచాయతన రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఘనంగా లక్ష దీపోత్సవ కార్యక్రమం.



**కిర్లంపూడి, పెన్ పవర్ నవంబర్ 18:**కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం భూపాలపట్నం గ్రామంలో వేంచేసియున్న శ్రీ పంచాయతన రామలింగేశ్వర స్వామివారి ఆలయంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కిర్లంపూడి మండలం టిడిపి అధ్యక్షులు, భూపాలపట్నం గ్రామ సర్పంచ్ వీరంరెడ్డి కాశీబాబు ఆధ్వర్యంలో లక్ష దీపాలంకరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూపాలపట్నం గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో తరలివచ్చి భక్తులు తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకుని లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని తిలకించారు.

## ప్రతీ ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలి

- సహకారం - పరపతి అంటనే సొసైటీలు
- రైతుల సేవలే ప్రభుత్వ లక్ష్యం
- ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ







**అంబాజీపేట: పెన్ పవర్, నవంబర్ 18:**ప్రభుత్వం అన్నదాతల ఆర్థిక అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ను యిస్తుందని సొసైటీ ల ద్వారా రైతు సేవలను వినియోగించుకోవాలని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు.

జాతీయ సహకార వారోత్సవాల సందర్భంగా అంబాజీపేట సొసైటీ లో సొసైటీ చైర్ పర్సన్ అరిగెల సూర్యనారాయణ(సూరిబాబు) అధ్యక్ష తన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యాతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ

ప్రతీ ఒక్కరూ అందరికి సహాయ సహకారము లు అందించాలని సొసైటీ పాలవర్గం, సిబ్బంది రైతులకు సేవలు అందించాలని సూచించారు. సహకార సంఘాలు ఏర్పడి 72 ఏళ్ళు పూర్తి అయ్యి సహకార సంఘాల ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పి.గన్నవరం నియోజకవర్గ టిడిపి కో ఆర్డనేటర్ మోకా ఆనందసాగర్ మాట్లాడుతూ

కోనసీమలో భూసారవంతమైన భూమి అని ఎరువులు వినియోగించకుండా పంటలు పండే నేలని సరైన సమయంలో నీరు అందిస్తే నాణ్యమైన పంటలు అందుతాయని అన్నారు. ప్రభుత్వం రైతుల కు అండగా ఉంటుదని సూచించారు. సొసైటీ చైర్ పర్సన్ అరిగెల సూరిబాబు మాట్లాడుతూ సొసైటీ లలో ఎరువులు, బ్యాంకింగ్ సేవింగ్స్, డిపాజిట్ సదుపాయం తోపాటు, మీ సేవ, లాకర్ లు అందుబాటులో ఉన్నాయని అన్నారు. చైర్ పర్సన్ గా భాద్యతలు చేపట్టినాటినుండి సిబ్బంది సహకారంతో సుమారు రూ. 40లక్షలు డిపాజిట్ లు సేకరించామని సకాలంలో రైతులు ఋణాలను సకాలంలో చెల్లిస్తున్నారని వారి సహకారంతో సొసైటీ ని మరింత అభివృద్ధి కి కృషిచేస్తానని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే ను ఘనమగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పి.గన్నవరం నియోజకవర్గ టిడిపి కో కన్వీనర్ దాసరి వీరవెంకా సత్యనారాయణ, ఏఎమ్ సి వైస్ చైర్మన్ కొర్లపాటి వెంకటేశ్వరరావు, డిస్రిక్ కోపరేటివ్ ఆఫీసర్, ఏ. రాధాకృష్ణ రావు, డిఏవొ. డిస్ట్రిక్ట్ కోపరేటివ్ ఆడిట్ ఆఫీసర్ డి. విజయలక్ష్మి, రామదాసు కోపరేటివ్ సొసైటీ ప్రిన్సిపాల్ జి. శ్రీ నివాస్ సహకార వారోత్సవాల ఇన్ చార్జ్ ఆదిమూలం వెంకటేశ్వరరావు, అంబాజీపేట డిసి బ్రాంచ్ మేనేజర్ బి. నాగేశ్వరరావు, సొసైటీ సిఈఓ కుంపట్ల అయ్యప్పనాయడు, నాయకులు కొర్లపాటి గోపి, మైపాల తాతాజీ, పత్తి దత్తుడు, రైతులు, కూటమి నాయకులు సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

# మన్యం లో కాల్పుల మోత









- రంప ఏజెన్సీలో కూడా ఆపరేషన్ కాగర్
- ఆపరేషన్ హిడ్మా సక్సెస్

**మారేడుమిల్లి, టెన్ పవర్, నవంబర్ 18:** మన్యం లో కాల్పుల మోత తో మంగళవారం తెల్లారింది. మావోయిస్టు అగ్ర నేతలు టైగర్ క్యాంపు సమీపంలో తలదాచుకున్నట్లు పక్క సమాచారం అందుకున్న గ్రేహౌండ్స్ బలగాలు స్థానిక పోలీసుల సహాయం తో అ ప్రాంతన్ని జల్లెడ పట్టాయి. సాంకేతికత పరిజ్ఞానాన్ని వాడుకుని డ్రోన్ కెమెరాల ద్వారా ఒక్క సరిగా మెరుపు దాడులు చెయ్యడం తో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, మావోయిస్టు అగ్ర నేత మాడవి. హిడ్మా అతని భార్య హేమ తో పాటు మరో నలుగురు మావోయిస్టు లు ఈ ఘటన లో మృతి చెంది నట్లు పోలీస్ లు ధ్రువీకరిస్తున్నారు. మంగళవారం ఉదయం ఆరు గంటలనుండి ఏడు గంట ల మధ్యకాల్పులు జరిగినట్లు చెబుతున్న పోలీసులు మృత దేహాలను గుట్టు చప్పుడు కాకుండా రంపచోడవరం రిఫరల్ ఆసుపత్రి కి తరలించడం పలు అనుమానాలకు తావీస్తుంది. కర్రే గుట్టల ఎన్ కౌంటర్ తర్వాత మాడవి. హిడ్మా దళం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్టాల్లో స్థావరాలు ఏర్పాటు లో భాగంగా ఈ ప్రాంతాన్ని ఎన్ను కున్నట్లు గా తెలుస్తోంది. ఇటీవలే చతిస్గడ్ రాష్ట్రం ఉప ముఖ్య మంత్రి సూక్మ జిల్లా పువర్తి గ్రామం లో పర్యటించి హి డ్మా తల్లి తో మాట్లాడి లొంగిపోవాలని తల్లి ద్వారా సందేశాన్ని ఇచ్చినప్పటికి తన ఆశయం కోసం చివరి వరకు పోరాటాన్నే నమ్ముకుని మంగళవారం జరిగిన ఎన్ కౌంటర్ లో అసువులు బాసాడు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పిన మాట కంటే మూడు నెలల ముందే దేశంలో నక్సలిజాన్ని అంతిమ దిశకు తీసుకుని వచ్చారు. ఘటన స్థలంలో దిరికిన ఆయుధలను పోలీస్ లు స్వాధీనం చేసుకున్నారు. పోలీస్ కాలుపుల అనంతరం మరి కొంతమంది మావోయిస్టులు తప్పించుకున్నట్లు పోలీసు బలగాలు తమ కూంబింగ్ కొనసాగిస్తున్నాయి.







## శ్రీ కృష్ణ యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా యాదవ వనసమారాధన

**రాజ్యాధికారం సాధన దిశగా యాదవుల ఐక్యతమవ్వాలి**


**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 18**

కార్తీక మాసం పురస్కరించుకొని నగరంలో శ్రీ కృష్ణ యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దివాన్ చెరువు వద్దనున్న గోదావరి పుష్కర వనంలో యాదవుల వన సమారాధన ఘనంగా జరిగింది. ఈ వన సమారాధన లో నగరంతో పాటు, ఇతర ప్రాంతాల నుంచి యాదవ సంఘీయుల పిల్లలు, మహిళలు ,పెద్ద ఎత్తున పాల్గొని ఆటపాటలతో ఉల్లాసంగా, ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వన సమారాధనలో పాల్గొన్న రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందరేశ్వరి మాట్లాడుతూ, తమ తండ్రి, మాజీ ముఖ్యమంత్రి, కీర్తిశేషులు , నందమూరి తారక రామారావు సిని నటన లో భాగంగా శ్రీకృష్ణ పరమాత్మ పాత్ర పోషించడం తో యాదవ సంఘీయుల ప్రేమాభిమానాలు
చూరగొన్నమన్నామన్నారు. రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే



గోరంట్ల బుచ్చయ్యా చౌదరి మాట్లాడుతూ, యాదవులు ఐక్యతతో రాజ్యాధికారాన్ని సాధించుకోవాలని, ఆ దిశగా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు (వాసు) మాట్లాడుతూ, నగరంలో దేవదాయ ధర్మదాయ కమిటీలో ఏడుగురు యాదవ సంఘీయులకు పదవులు ఇచ్చామని , ఇదేవిధంగా యాదవుల మధ్య ఐక్యత నెలకొని ఉంటే మరింత సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఈ సందర్భంగా మహిళలకు, పిల్లలకు నిర్వహించిన ఆటల, పోటీల్లో విజేతలకు ప్రజా ప్రతినిధులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ఆదిరెడ్డి వాసు, పురందేశ్వరి, సోము వీర్రాజు, గొరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి అప్పారావు, యనమల కృష్ణుడు, రౌతు సూర్య ప్రకాశ రావు, బత్తుల బాలరామకృష్ణ, టికె విశ్వేశ్వర రెడ్డి, లాకా వెంగాలరావు, యనమల కృష్ణుడు,శ్రీకృష్ణ యాదవ సంక్షేమ సంఘ పెద్దలు అంకం గోపి,నాక్కెల్ల బాబురావు,రాయి వెంకటేశ్వర రావు ప్రసాదుల హరినాద్, నోడగల సుధా, నగర యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## కొత్తపేట శ్రీరామనగర్‌లో కార్తీక భజనలతో రామాలయం సందడి





**కొత్తపేట, పెన్ పవర్, నవంబరు18:**కార్తీక మాసం రావడంతో గ్రామాల్లో ఆధ్యాత్మికత నిండిపోతోంది. రామాలయాల వద్ద భక్తులు ప్రతి సాయంత్రం కార్తీకదీపాలు వెలిగిస్తూ, దేవాలయాలను మరింత అందంగా తీర్చిదిద్దుతున్నారు. కొత్తపేట మండలం శ్రీరామనగర్‌లో ఉన్న పాత శ్రీ రామాలయం వద్ద కూడా కార్తీక శోభ ప్రత్యేకంగా కనిపిస్తోంది. మంగళవారం ఆలయ ప్రాంగణం దీపాల కాంతితో మెరిసిపోయి, భక్తుల రాకపోకలతో సందడి చేసింది. ఈ నేపథ్యంలో ప్రముఖ వ్యాపారవేత్తలు మామిడి శెట్టి బ్రదర్స్ ప్రత్యేకంగా ముందుకు వచ్చి రామనామ సంకీర్తన ఏకాహ భజన ఉత్సవాలు నిర్వహించారు. వారు చేసిన ఏర్పాట్లు భక్తులకు చాలా ఆనందాన్ని కలిగించాయి. రామనామ స్మరణతో సాగిన భజనలు, తాళాలు, హార్మోనియం నాదం ఆలయ వాతావరణాన్ని పూర్తిగా ఆధ్యాత్మికంగా మార్చాయి. చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు అందరూ భక్తి తత్వంతో రామనామం జపించారు. భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి భజనల్లో పాల్గొన్నారు. కార్యక్రమం ముగిసిన తర్వాత భక్తులకు ప్రసాదాలను అందించారు. అందరూ కలిసి కార్తీక దీపాలు వెలిగించడం, రామనామ సంకీర్తన చేయడం ఈ ఉత్సవానికి మరింత శోభ తీసుకువచ్చింది. కార్తీక మాసంలో ఇలాంటి భజనలు గ్రామాలలో శాంతిని, భక్తిని పెంచుతూ ప్రజల మనసుల్లో ఆధ్యాత్మిక ఆనందాన్ని నింపుతున్నాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com